

"రాత్రంతా నీ గురించే ఆలోచిస్తూ ఉన్నాను" అంటారు శ్రీసాయి-ధుమాల్‌తో(భావు). వారి మాటలు వినగానే నాలో ఆశ్చర్యం, ఆనందం, కృతజ్ఞత, ప్రేమ, అభిమానం ముప్పిరిగొని ఆనందభాష్పాలుగా పెల్లుబికుతాయి. (మనసు అనే పాత్ర నిండి పొర్లే ఆ చుక్కలే మనం పంచగలిగేది. అప్పటిదాకా మనం పంచేది మన మాటలనే) వారికి నాపై ఎంత ప్రేముందో! నా కోసం ఎంత శ్రమపడుతున్నారో! నేను ఎప్పుడూ బాబా గురించి ఆలోచించినట్లే, వారు కూడా నా గురించి ఆలోచించేవారు. కానీ నా ఆలోచన ప్రేమతో నిండి ఉన్నప్పటికీ అది శక్తి లేనిది, వారికి నిజమైన సేవ చేసుకోలేనిది. బాబా నాపై చూపే ప్రేమలో అతీతమైన శక్తి ఉండి అడుగడుగునా నన్ను కాపాడుతుంది. నేను పొందుతున్న మేలు ఏదైనా అది బాబా ప్రసాదించినదే.

- ఎస్.పి.ధుమాల్

శ్రీసచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్ కీ జై! సద్గురు శ్రీసాయినాథుని శరద్బాబూజీ కీ జై!



# గురుకృప

శ్రీరామనవమి సంచిక

నాపై నీ దృష్టి నిలుపు. నా దృష్టి ఎప్పుడూ నీ మీదనే ఉన్నదని గ్రహిస్తావు.



# సత్సంగం

మన మనస్సు అనేటువంటిది ఒక దారంలాంటిది, ఒక దారపుపోగులాంటిది. పదిమంది ఒక దగ్గర కూర్చుని సత్సంగం చేసుకున్నపుడు ఏమవుతుందంటే ఆ పోగులన్నీ కలిసి ఒక మోకు అవుతుంది. మనస్సు ఎప్పడూ కూడాను ప్రక్క మనసుని ప్రభావితం చేస్తూ ఉంటుంది.

బాబా అనేటువంటి ఒక ఆబ్జెక్ట్‌ని లవ్ చేసే పది మంది ఒక దగ్గర కూర్చున్నపుడు మనలో (ప్రేమ) కొద్దిగా వీక్‌గా ఉండేటపుడు కూడాను ప్రక్కవాడి యొక్క ఇది, దాన్ని కాంపెన్సేట్ చేస్తూ పోతుంటుంది. అపుడు ఆ టైమ్‌లో కూర్చొని మనం చేసే ఆ నామం యొక్క బలం మనం ఇంట్లో కూర్చొని చేసేదానికంటే ఎక్కువగా ఉంటుంది. ఇంట్లో కూడా చేసుకోవచ్చు. కానీ ఇక్కడ చేసుకునేటువంటి దాంట్లో ఒక బలం ఉంది. అందుకని మన పెద్దవాళ్ళందరూ కూడా ఇటువంటి ఫంక్షన్స్‌గానీ ఇటువంటి అందరూ కలిసి కూర్చునేటువంటి కాంగ్రిగేషన్స్ (సమూహాలు) పెట్టిన కారణమది. కాంగ్రిగేషన్లో ఏమవుతుందంటే ఒక దగ్గర తగ్గినా కూడా ఇంకొకటి కాంపెన్సేట్ అవుతూ పోతుంటుంది.

“ఆరతి సాయిబాబా” ఇంట్రడక్షన్లో వ్రాసాను చదవండి. కాంగ్రిగేషనల్ వర్షిప్ (సామూహిక పూజ) అనేటువంటిది ఎందుకు పెట్టారు? దానికి కారణం అది. మీరు ట్రై చేయండి. ఇండివిడ్యువల్‌గా ఎంతసేపు చేయగలరో? చేయలేరు. ఒకరోజు కూర్చుంటారు. రెండుసార్లు కూర్చుంటారు. మూడోసారి వెళ్ళిపోతారు.  ఇక్కడ కూర్చునేటపుడు చేసేది అక్కడ రాదు. తర్వాత అందరూ కలసి కూర్చొని ఒకదానితో చేయడంతో ఒక కమ్యూనిటీ, ఒక ఫీలింగ్... అందరిపట్ల ఒక బ్రదర్‌హుడ్ (సోదరభావం) ఉంటుంది. ఇప్పడు చూడండి. హ్యాపీగా ఎంజాయ్ చేస్తున్నారు.

గురుబంధువు : గురువుగారూ, మీరు లాస్ట్ సత్సంగ్‌లో చెప్పారు కదా... శిరిడీకిగాని, సత్సంగానికిగాని, ఒక్కసారి వచ్చినా, వాళ్ళలో ఛేంజెస్ వస్తాయని అన్నారు. అట్లాగే మేము ప్రతిసారి సత్సంగానికి వెళ్ళినపుడు మాలో ఛేంజెస్ వస్తూ ఉంటాయా?

గురువుగారు : వస్తాయి. అంటే ఆ  ఛేంజెస్ ఇట్లా ఉండవు. శిరిడీకి వచ్చినట్లు వచ్చే  ఛేంజెస్ కాదుగానీ, ఈ  ఛేంజెస్‌ని మనం బేరీజు వేసుకునేదానికి, ఇందాక విచక్షణ అని చెప్పానే, డిస్క్రిమినేషన్ అని చెప్పానే అది పెంచుకునే దానికి ఉపయోగ పడుతుంది. అందుకని ప్రతిదాన్ని ఒక పర్పస్‌ఫుల్‌గా చేయండి. రొటీన్‌గా చేయవద్దు. సత్సంగం చేయాలి, వెళ్ళాలి, వెళ్ళకపోతే కరెక్ట్ కాదు. బాబాకు కోపం వస్తుంది. మనకేదో కీడు జరుగుతుంది... ఇటువంటివి కాదు.

గురుబంధువు : గురువుగారూ, ఒక్కసారే అని చెప్పినా, **Each and every event, moment** మనం బాబాతో ఉండాలని చెప్తూ ఉంటారు కదా. అంటే దీనికి ఎఫర్ట్ ఉండాలి కదా. కంప్లీట్‌గా అంటే ఒక్కసారిగా  వస్తుందా?

గురువుగారు : ఒక్కసారి రాదమ్మా, నెమ్మదిగా చేస్తూ పోవాలి. మీరు చేసుకుంటూ రండి. ఇప్పటికే ఇంత మార్పు వచ్చింది సత్సంగాలకు పోతుంటే. మీలో ఎంత మార్పు వచ్చింది? అట్లాగే ఇంకా ఇంకా రావాలి. పర్పస్‌ఫుల్‌గా ఉండాలి. మీనింగ్‌ఫుల్‌గా ఉండాలి. సత్సంగాలు చేస్తుంటే. లేకపోతే సత్సంగాలకు వాల్యూలేదు. ఎందుకు చేయాలి?

గురుబంధువు : సత్సంగానికి వచ్చేవాళ్ళ సంఖ్యను బట్టి ఆ సత్సంగం ఎట్లా జరుగుతుందనేది డిపెండ్ అయిఉంటుందా గురువుగారూ?

గురువుగారు : అందరికీ కన్వీనియెంట్‌గా, అందరిలోనూ మార్పు వచ్చే విధంగా ఏదైతే బాగుంటుందో అది చేసుకోండి. దానికంటూ ఒక పద్ధతి అంటూ ఏం లేదు. మెయిన్‌గా ఒక్కటే. సాయిఊసే, సాయిధ్యాసే. లేదు లేదిక వేరే మార్గం. ఈ సాయిఊసు, సాయిధ్యాస ఏ పద్ధతిలో చేసుకుంటారో ఆ పద్ధతిలో చేసుకోండి. సత్సంగం గురించి శంకరాచార్యులు చక్కగా చెప్పారు. అది మనకెప్పడూ గుర్తుండాలి.

*(Contd. Page No.31)*



సత్సంగత్వే నిస్సంగత్వం - నిస్సంగత్వే నిర్మోహత్వం

నిర్మోహత్వే నిశ్చలతత్త్వం - నిశ్చలతత్త్వే జీవన్ముక్తి

ఇవి... ఈ ట్రాన్స్ఫర్మేషన్స్ స్టెప్ బై స్టెప్ మనలో ఎంతవరకు జరుగుతున్నాయి?

‘నిస్సంగత్వం’ అనంటే ఇరవైనాలుగు గంటలూ వాడి దగ్గరకు పోయి మాట్లాడాలి, వీడి దగ్గరకు పోయి మాట్లాడాలి, ఏదో పుస్తకం తీసుకొని చదవాలి అని కాకుండా, కాసేపు మనం బాబా దగ్గర హ్యాపీగా కూర్చోగలుగుతున్నామా, మనకై మనం కాసేపు కూర్చున్నా కూడా ఆనందంగా ఉండగలుగుతున్నామా? అదీ నిస్సంగత్వం అంటే. నిస్సంగత్వం అంటే ఎవరితో పలకకుండా తలుపు తాళం వేసుకొని కూర్చోవడం కాదు. (సంగం) కంపెనీ, no need for company. If company is there its good. We will do satsang. If the satsang is not there, we are Happy. Company should never be a need. అదీ నిస్సంగత్వం అంటే.

ఆ నిస్సంగత్వం వచ్చినపుడు ఇందాక నేను చెప్పానే... pulls, emotions.. these emotions will be integrated. That is నిర్మోహత్వం. When the నిర్మోహత్వం comes then this standard dynamic and static aspects which I was explaining now, That నిశ్చలతత్త్వం, that standard conviction, That will come.That will arise. And from there our final goal...

నాకు డిస్ హార్మోనీ ఉంది, నాకు సెక్యూరిటీ కావాలి. నా సెక్యూరిటీ నా చేతిలో లేదు. ఎందుకని అంటే కొంతవరకే నీ చేతిలో ఉంది. మిగతాది అంతా కూడాను మనకి తెలియని ఎక్స్-ఫ్యాక్టర్ చేతుల్లో ఉంది. ఎన్నో పరిస్థితులు అట్లా కలసి వస్తే తప్ప నాలో సెక్యూరిటీ లేదు. కాబట్టి దాన్ని గుర్తుపెట్టుకొని నేను హార్మోనియస్‌గా, నేను సెక్యూర్‌గా, ఆనందంగా ఉండటానికి ఏమేమి చేయాలో అవి చేయండి. ఏమి చేయాలంటే అది చేయండి. అదే సాయిపథం,  “ఆనందజీవనం సాయిపథం” నేను డిఫైన్ చేసాను దాన్ని. సాయిపథం అనంటే, సత్సంగానికి రెగ్యులర్‌గా పోయి, భజన చేయడం కాదు. బాబాకు రెండుసార్లు ఇట్లా ఇట్లా అగరొత్తి త్రిప్పడం కాదు. ఇవేవీ కాదు. ఆనందంగా ఉండటం. ఆనందానికి అడ్డం వచ్చేటువంటి దేనినైనా సరే సరిచేసుకోవడం, ప్రక్కన వాళ్ళ ఆనందానికి అడ్డం లేకుండా చూసుకోవడం. ఎప్పుడూ అనుక్షణం ఈ సెల్ఫ్ ఎగ్జామినేషన్, సెల్ఫ్ ఎనాలసిస్, సెల్ఫ్ అబ్జర్వేషన్, అండ్ సెల్ఫ్ కరెక్టింగ్ అదీ సాయిపథం అంటే.

అవి కాకుండా ఊరకనే మీరందరూ, మేము వారం వారం పోతున్నాము. అక్కడ టేప్‌రికార్డర్ పెట్టుకుంటున్నాము. మేమేదో స్పీచ్‌లు ఇస్తున్నాము. మాకు పాటలు పాడేదానికి అవకాశం ఇవ్వడం లేదు. అంతా చెడిపోయింది. ఇక్కడ, సాయిపథం సత్సంగం అంతా కూడా, మా గొంతు వినే అదృష్టం వీళ్ళకంతా లేకుండా పోయింది. అనుకుంటే అవి కాదు సత్సంగాలు. సత్సంగం అనేటువంటిది మన పాటకచేరీలకు వేదిక కాదు. ఎవరికి వాళ్ళకు ఒక అద్దం అది. పెద్ద ‘అద్దం’ సత్సంగమంటే. ఆ అద్దం ముందు అందరూ కూర్చుని ఎవరికి వాళ్ళు వాళ్ళని చూసుకుంటారు. ప్రక్కన వాళ్ళని చూడటం కాదు. అద్దంలో ప్రక్కన వాళ్ళను కూడా చూడవచ్చు. అది వేరే విషయం.  మనల్ని మనం, మనలో ఏమున్నాయి అని అప్పడప్పడు ఫ్రీక్వెంట్‌గా వెళ్ళి చూసుకోవడం. మన ఇండ్లలో ఎన్నో రకాలైన కార్యక్రమాలలో, రకరకాల సమస్యలలో మనం ఉంటాం కనుక మనకు వీలుపడకపోవచ్చు. దానికి ఒక టైం ఎలాట్ చేస్తాము.  ఒక అరగంట.. ఒక గంట.. వారంలో ఒక గంట మనల్ని మనం చూసుకునేదానికి  అలాట్ చేసుకోకూడదయ్యా?  రోజుకి మూడు గంటలసేపు, నాలుగు గంటలసేపు మామూలు అద్దం ముందు నిలబడతామే, కొంచెం ఒక్కగంటసేపు ఆ అద్దం ముందు కూడా నిలబడదాం.

- శ్రీబాబూజీ



ఆనందసంద్రంలో, అనుగ్రహ ప్రవాహంలో ఓలలాడించి పంపారు స్వామి. అంతే వాసులు ఊరకుంటారా! అదేం స్వామీ! మీరే కదా చెప్తారు ఒక్కసారి విధించుకున్న నియమాన్ని, ధర్మాన్ని తప్పకూడదని. ఈ రోజు మీరు తద్విరుద్ధంగా చేసారే అని వాపోయారు.

'కారుణ్యాన్ని మించిన ధర్మం' ఈ సృష్టిలో ఏముంటుంది అన్నారు స్వామి. సద్గురుదేవుల అవ్యాజ కరుణానుబంధము మనల్ని స్వామి వారి చరిత్రను కూలంకషంగా అధ్యయనం చేసే అమూల్య అవకాశమిచ్చింది. మా గురుదేవులు శ్రీబాబూజీ శ్రీచరణములు విశాఖలో తమ పవిత్రపాదమునుడిన క్షణములను గుర్తుకు తెచ్చి మమ్ము ఆనందపరవశుల్ని చేస్తోంది. ఓవంక సముద్రము – మరో వంక అవ్యాజ ప్రేమ మహాసముద్రము. గురువు లభించిన జీవితములు ఆనంద సంద్రములే కదా! అందు సందేహమేముంది. జ్ఞానము, భక్తి మేరు శిఖరములైనప్పటికి 'సముద్ధారణార్థం కలౌ సంభవతం' అన్నట్లు ఆశ్రితజన ఉద్ధరణకై ఈ జగత్తున ఉద్భవించి తాము నడిచి, మనలను నడిపే పరమ దయాళువు సద్గురువు. మనం చేయవలసిందల్లా ఆ 'తల్లి' అయిన గురువు చేయి పట్టుకు నడవడమే. అదే మనకు తరింపు. అదే 'నా'కు అంతరింపు. తరింప చేయవారు సదా సిద్ధం – శ్రద్ధా, సబూరీలతో ఆ చరణాలను అనుగమించడం మన కర్తవ్యం... శుభం భవతు.

**– గురుకృప**

## అమృతం ఆ మందు – ఇచ్చెను మా కామందు

**ఉదయం లేచి, చక్కగా స్నానం చేసి శుచిగా దీపం వెలిగించుకుంటున్నాం. మనో చీకట్లను తొలగించమని వేడుకోవడం మరచిపోతున్నాం. కామంతో కాలిపోతూ, మోహంతో మోసపోతూ, పుట్టుకకే పురుడుపోస్తూ, గురువన్న ఉనికిని తెలుసుకోలేకపోతున్నాం. భవరోగం కొని తెచ్చుకుంటున్నాం. అన్నమయ్య చెబుతారు. "మా గురువుగారు జన్మతః వచ్చిన అన్ని రోగాలకు "తిరువెంకటాద్రి" అన్న ఒకే ఒక్క మందునిచ్చారు నాకు అది చాలు" అని. మా గురుదేవులు అన్నారు. "శ్రీసాయి అందరికంటే పెద్ద వైద్యులు. వారిది అందరినీ స్వీకరించే ప్రభుత్వ వైద్యశాల" అని. భవరోగములకు మా గురుదేవులు ఇచ్చిన ఏకైక మందు 'శ్రీసాయి'. మా అందరి కామందు శ్రీబాబూజీ.**

**సద్గురు వాక్యం మనలో దైవంపట్ల జిజ్ఞాసను, విచారణను రేకెత్తించి, తరింపుకు బాట వేస్తుంది.**



సంపుటి : 24
సంచిక : 2

ఏప్రిల్ 21
2021



గురుకృప



# సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...

ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి!
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయకుహరంలోని నిశ్శబ్దనిశీథిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞానసౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి. ఆ సుజ్ఞానసౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృతధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృతధారలలో తడుస్తూ, ఆ జ్ఞానసౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ 'సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!'
అని అందరూ ఏకకంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధురస్వప్నం.
ఆ స్వప్నసాఫల్యం కోసం శ్రీసాయినాథుని అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించడమే మనం చేయగలిగింది, చేయవలసింది.

– శ్రీబాబూజీ

## లోపలి పేజీలలో

పథగామి 4
– గురుకృప

అన్వేషణా దృక్పథం 7
– శ్రీబాబూజీ

సద్గురు సమ్మోహనం 11
– నామం జగన్మోహన్‌రెడ్డి

ధర్మానికి ఆకారం శాస్త్రాలకు ఆధారం 13
– సాయిభక్తి సాధనా రహస్యం

17 రామ జననానికి ముందే రామస్మరణా?
– జిజ్ఞాసాపథం

20 భాగవత దివ్యజీవన మార్గము
– జగద్గురుపీఠం రచనల నుండి

25 గురుకృపాలహరి
– గురుకృప



నిర్వహణ : *గురూజీ ఆశీస్సులతో – గురుబంధువులు*

**GURUKRUPA**

Printed at : Ramakrishna Printers, Visakhapatnam. Web : www.gurukrupa.info



# పథగామి

## ఆనందజీవనయానం

***హృదికందర తామస భాస్కర హే తుమి విష్ణు ప్రజాపతి శంకరహే।***
***పరబ్రహ్మ పరాత్పర వేదభణే గురుదేవ దయాకర దీనజనే॥***

సర్వవ్యాపకుడైన పరమాత్మ గురురూపంలో సూర్యునిలా హృదయంలో ప్రకాశించి, అంధకారమయమైన అజ్ఞానాన్ని తొలగిస్తాడు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల స్వరూపము, సాక్షాత్ పరబ్రహ్మ స్వరూపము అయిన గురుదేవులకు నమస్కారం. వేదాలు గురువును శ్రేష్ఠమైన నిరాకార నిర్గుణ పరబ్రహ్మంగా వర్ణిస్తున్నాయి. గురుదేవా! ఈ దీనునిపై దయ చూపు అని ప్రార్థించారు శ్రీదేవేంద్రనాథ్ మజుందార్ శ్రీరామకృష్ణులను సభక్తిపూర్వకంగా. పరమాత్మ గురువు రూపంలో ప్రకాశించేది కేవలం జీవులు 'ఆనందజీవనాన్ని' అందిపుచ్చుకుని, జీవించే ప్రతి క్షణాన్ని పరి'పూర్ణం' చేసుకోవాలనే. గమనిస్తే గురువు–ఆనందపు తావు అని అవగతమవుతుంది. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూసి కొనుక్కున్న 'కంప్యూటర్' కొన్ని రోజులు ఆనందాన్నిస్తుంది. బిడ్డలు కలుగక వసంతాలు ఎదురు చూసిన అనంతరం బిడ్డ పుడితే కొన్ని సంవత్సరాలు సంతోషంగా అనిపిస్తుంది. ఎదురు చూసిన 'కోట్ల' ధనం ముంగిట్లో చేరితే కొన్ని గంటలు సంతోషాన్ని, కొంత మాత్రం ధైర్యాన్నిస్తోంది. అసలు ఎవరీ గురువు – బహుశా 'ఆనంద కల్పతరువు' అయి ఉండాలి. ఎన్ని వసంతాలు క్రితమో జీవిత గమనంలో తారసపడ్డారు. ఇప్పటికీ వారి ఆలోచన కూడా ఆనందాన్ని, అభయాన్ని, స్ఫూర్తిని, స్పష్టతను ఇస్తోందే! నేనైతే ఏమీ సమర్పించలేదు వారికి. నేను వారిని చూశాను – వారు నన్ను చూసారు; సాయి మనకున్నారని చెప్పారు, సాయి చూపిన బాటను నడవమన్నారు, సాయి కాపాడుతారన్నారు, అంతే! నాటి నుండి, ఏమో ఎన్నో జన్మల నుండి వారు కాపాడుతున్నారన్న స్థైర్యం కలుగుతోంది. గురువు కూడా నాలాగే కరచరణాదులతోనే వచ్చారే! నాకు ఉన్న 'కన్పించే' సుఖాలు దుఃఖాలు అన్నీ వారికీ ఉన్నట్లు కనిపిస్తున్నాయే! మరి నేను ఏమి పొందాలి వారి నుండి. "జీవించే కళను నేర్చుకోవాలి" – "యోగః కర్మ సుకౌశలం" అన్నాడు కదా గీతాచార్యుడు. వారి జీవితమనే సద్గ్రంథం ద్వారా మన జీవితాన్ని తీర్చి'దిద్దు'కునే అవకాశమిచ్చారు సద్గురుచంద్రులు. ఈనాటికీ శిరిడీ శాసనాలపై ఉంటుంది 'శ్రీమాన్' అంటే 'శ్రీమంతుడు'బూటీ అని. శతాబ్దం క్రితమే వారు కోటీశ్వరుడట. కానీ వారికి శ్రీసాయి చరణాలు చాలట! ఏం నేర్పుతున్నారు గురుచంద్రులు.





సమర్పించారు. స్వామి వారికి పాదపూజ చేసుకుని ఉత్సవంగా తమ గ్రామాన్ని పవిత్రం చేసుకున్నారు.

నవంబర్ 7వ తేదీ, 1936వ సంవత్సరం పరమాచార్యస్వామివారు విశాఖనగరం చేరుకున్నారు. విద్యార్థికులు, లాయర్లు, వ్యాపారస్తులు, అధికారులు స్వామివారికి స్వాగతం పలకడానికి ఎంతోకాలంగా వేచి చూస్తున్నారు. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూచిన స్వామివారి రాక రానే వచ్చింది. ప్రతినిత్యం చంద్రమౌళీశ్వర సేవానంతరం స్వామి వారి అనుగ్రహ భాషణానికై చకోరాల్లా వేచి చూసేవారు భక్తజనులు. పోర్టు అధికారుల వినతిపై స్వామి వారు అక్కడ సహజ ఓడరేవును దర్శించారు. గొప్ప పండిత సభ ఏర్పాటు చేయబడింది స్వామివారి రాకను పురస్కరించుకుని. ఆంధ్రదేశంలోని ఎందరో పండితులు పాల్గొన్న ఈ సభను హైకోర్టు జడ్జి సాహిత్య రత్నాకర డా॥ డి.కృష్ణమాచార్య ప్రారంభించారు. ప్రజలను, పండితులను ఉద్దేశించి స్వామివారు ప్రసంగించారు. స్వామివారు పండితులను దుశ్శాలువాలతో, బహుమానాలతో సత్కరించారు. స్వామివారి విశాఖ విజయ యాత్ర ప్రజల మనసులలో స్థిరంగా నిలిచిపోయింది. 'వి'శాఖ, శాఖలులేనిది, అంతరాలు లేని నగరం పొంగిపోయింది శ్రీవారి రాకతో.

పాదచారియై యావద్భారతంలోని ఎన్నో జీవులకు మార్గదర్శనం చేసి 'ధర్మాచరణ'ను ఆచరించి చూపిన నడయాడే దైవం పరమాచార్యులు. ధర్మాచరణమంటే ఇదిగో ఒక చిన్న సంఘటన. స్వామివారు ఎన్నడైనా మౌనదీక్ష వహిస్తే ఆ సమయం పూర్తి మౌనమే. శ్రీకార్యం (మేనేజర్)కు ఎట్టి పిలుపు ఉండేది కాదు. ఇది నాకవసరమని శ్రీవారు ఎటూ అడుగరు. ఒకానొక నాడు కాంచీపురమునకు దగ్గరలోని అంధుల పాఠశాల నుండి అక్కడి ప్రధానోపాధ్యాయుడు వందమంది పిల్లలను స్వామి వారి సన్నిధికి తొడ్కొని వచ్చాడు. బిడ్డలు అంధులైనా వారిపై శ్రీవారి చూపు ప్రసరిస్తుంది కదా! వారి అభయవచనాలు ఆ బిడ్డలకు ధైర్యాన్నిస్తాయి కదా అని అతని ఆశ. స్వామి వారు విడిది చేసిన ప్రాంగణానికి వచ్చాక తెలిసింది స్వామి 'మౌనం'లో ఉన్నారని. అతనికి ఏంచేయాలో పాలుపోలేదు. ఖిన్నుడై, పరిచారకులతో కళ్ళనీళ్ళ పర్యంతమయి బిగ్గరగా బాధపడుతున్నాడు. పిల్లల దురదృష్టం అనుకుంటూ. ఇంతలో అంతటి మౌనంలోనూ స్వామివారి నుండి శ్రీకార్యానికి పిలుపువచ్చింది ఆ పిల్లల్ని పంపమని. ప్రతీ చిన్నారితోనూ విడివిడిగా మాట్లాడి వారికి వస్త్రాలనిచ్చి, ప్రసాదమిచ్చి



లభించగలదని నుడివారు స్వామి. ఉపాసనా మార్గమైనా, జ్ఞానమార్గమైనా సద్గురు అనుగ్రహంతో ఒక లక్ష్యాన్ని చేరుస్తుందని చెప్పారు. స్త్రీల జీవిత విధానాన్ని సరిదిద్దుకునే తీరును తెలియచెప్పారు.

అక్కడి నుండి కోరమాండల్ తీరంగా పిలువబడే 'భీమునిపట్నం' వేంచేశారు స్వామి. ఆ రోజుల్లో భీమిలి పోర్టు నుండి మద్రాసుకు, కలకత్తాకు జలరవాణా మార్గంలో ఎన్నో ఓడలు తిరుగుతుండేవి. భీమునిపట్నం కొండపై గల నరసింహస్వామిని సందర్శించారు స్వామి. ఆ తర్వాత అనంతపురం గ్రామంలో ఒక రోజు విడిది అనంతరం సింహాచల క్షేత్రానికి పయనమయ్యారు స్వామి. సింహాచలక్షేత్రం – శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామిగా విష్ణువు కొలువైన క్షేత్రం – దుష్టరాక్షసులైన హిరణ్యాక్ష, హిరణ్యకశిపులను వరాహ, నృసింహ రూపాలలో సంహరించాక ప్రహ్లాదుని కోరిక మేరకు సమన్వయ రూపంగా వెలసిన స్వరూపమని, కొన్ని శతాబ్దాలు పూజలకు నోచుకొని ఆ పవిత్ర క్షేత్రం మరల పురూరవునికి కలిగిన అనుభవంతో పుట్టమన్ను తొలగించబడి స్వామి రూపాన్ని గాంచినట్లు చెబుతారు. సంవత్సరమంతా చందనంతో కప్పబడి, కేవలం కొన్ని గంటలు మాత్రమే స్వామి నిజరూపదర్శనం భక్తులకు లభిస్తుంది. ఈ సాంప్రదాయం నేటికీ కొనసాగుతున్నది. శ్రీకృష్ణదేవరాయలు స్వామిని దర్శించి కైంకర్యాలను సమర్పించినట్లు ప్రతీతి.

పరమాచార్యుల రాకకు వలసిన ఏర్పాట్లను విజయనగర సంస్థాన అధికారులు పర్యవేక్షించి స్వాగతతోరణాలతో అలంకరించారు. క్షేత్రం క్రిందభాగంలో స్వామి వారి విడిది ఏర్పాటు చేయబడింది. తర్వాత రోజు ఉదయం వందలాది మంది పండితులు, ప్రజలు, గిరిజనులు స్వామి వారిని అనుగమించగా వరాహలక్ష్మీనృసింహుని దర్శించుకున్నారు స్వామి. ప్రత్యేకపూజలు, అర్చనలతో స్వామి వారు పీతాంబరాన్ని సమర్పించారు. అక్కడి అర్చకులను, పండితులను స్వామి సత్కరించారు. అక్కడి గంగాధర తీర్థాన్ని దర్శించి ఆ జలాలను తనపై చల్లుకున్నారు స్వామి. అక్కడ సుమారు గంటసేపు ధ్యానమగ్నులయ్యారు స్వామి. భక్తుల వినతి మేరకు నూతనంగా తయారు చేయబడిన 'డోలీ'లో, ప్రకృతి పారవశ్యపు బాటవెంట స్వామి వారు కొండక్రిందకు చేరారు. అక్కడి విడిదిలో జరిగిన చంద్రమౌళీశ్వర సేవను దర్శించిన వేలాదిమంది ప్రజలు తన్మయత్వంతో గురుచంద్రులకు, ఈశ్వరునకు కైమోడ్పులర్పించారు. సింహాచల గ్రామ ప్రజలు స్వామి వారికి భిక్షావందనాన్ని





ఏది నిజమైన సంపద. పాతతరంలోనూ దర్శనమిచ్చింది – త్యాగరాజ స్వామి రూపంలో! "నిధి చాల సుఖమా! రాముని సన్నిధి సేవ సుఖమా! నిజముగ పల్కు మనసా." "నిన్ను చివరికంటా గమ్యం చేరుస్తాను" అని చెప్పినా వారి శక్తి తెలిసి కూడా యుక్తిగా అడుగుతాము. కోరినవన్నీ ఇస్తాను. నేను ఇవ్వదలచింది మీరడిగేంతవరకు అంటే 'కోరినవన్నీ' అన్న మాట ప్రత్యేకంగా గుర్తు వస్తుంది. కాలం గడిచిపోతోంది కదా! కాలుడు ఏ క్షణమైనా కాలు దువ్వచ్చు కదా, ఆయన ఏం ఇవ్వదలచి ఉంటారో అన్న సాలోచన ప్రారంభమవ్వడంలా! ఇందుకోసమే మరల గురువుగా అవతరించి మన చెంతనే ఉండి చింతలను దీర్చి సాయి చింతనను ప్రసాదించడానికి మానవరూపం దాల్చి మది మదిలో సాయి మందిరం కోసం పాటుపడ్డారు శరశ్చంద్రులు.

**స్పష్టత - పరిపూర్ణత:**

"హ్యాపీగా బాబాను పట్టుకోండి. చక్కగా బాబాను చూపించాను. బాబా తత్త్వమేమిటో చెప్పాను, పట్టుకోండి. మిమ్మల్ని ఎలా తీసుకుపోవాలో నాకు తెలుసు. చక్కగా ఉండండి. మీకేమీ లోటు రాదు. నేను చెప్తున్నాను కదా! ఆ అస్యూరన్స్ కూడా నేను ఇస్తున్నాను. మీకెందుకు? చక్కగా బాబా మీద ఫోకస్ చేయండంతే! ఆ అస్యూరన్స్ మీరు నాకివ్వాలి. బాబా! బాబా! బాబా! అంతే! వేరే ఏదీ ఉండకూడదు మనసులో. మన జీవితంలో బాబా యొక్క సత్సంగం అనేటువంటిది ఒక భాగం కావడం కాదు. ఆయన యొక్క లీలా ప్రబోధంలో మన జీవితమే ఒక భాగం కావాలి. అలా ప్రయత్నం చేయండి. బాబా చూసుకుంటారు" అన్నారు శ్రీబాబూజీ. ఎంత సుస్పష్టం వారి సందేశం. లోటుకు చోటు లేకుండా మనతోపాటే తాముంటానన్న అభయం మనలో రావాల్సిన పరిణితిని కలిగి, బాబా లీలా ప్రబోధమే మన జీవితమైన వేళ పరిపూర్ణత్వాన్ని అందిపుచ్చుకోలేమా? మన ఆనందం వారి బాధ్యతగా స్వీకరించిన మూర్తీభవించిన కరుణ మన గురుచంద్రులు శ్రీబాబూజీ. తల్లి గోదారి ప్రతి పల్లె మీదుగా సాగిపోతోంది. కలుపు తీసి, కాల్వ చేసి, గట్టు నిర్మించుకుంటే తపోవనమూ, వ్యవసాయమూ సాధ్యమే! గురువనే అనుగ్రహ గోదారి ఆనందమనే అమృత జలాన్ని మనదాకా మోసుకు వస్తుంటే కాల్వలైతే కడదాకా అంటే రాబోయే తరాలదాకా చేర్చగలుగుతాం. కనీసం ఇంకుడు గుంతలమైతే! ఏమో! ఆలోచిద్దాం. ఆనంద స్వరూపుడైన శ్రీసాయిని 'ఆనందం'గా పట్టుకొమ్మని వారి జీవితం చెప్పే సత్యం. అందుకు శ్రీసాయి లీలాప్రబోధమే మనకు సర్వహితమని వారి జీవన సందేశం. అన్నీ ఉన్నా ఏమీ లేనట్లుగా కడలుడిపి నీరాడని కోర్కెలతో సతమతమయ్యే



మనకు దారి ఏదన్నది సందేహం. సృష్టిని శాసించిన సద్గురు సామ్రాట్టుది పాడు బడ్డ మసీదు. భక్తజనులు తీసుకు వెళ్ళి శయనించమంటే శయనించిన చావడి. మనసు మూలంలో ఉన్నానని అనుభవ పూర్వకంగా తెలియ చెప్పిన శరశ్చంద్రులు నివసించింది చిన్న గదిలో. మనకు ఎన్ని సౌఖ్యాలున్నా ఇంకా వెలితిగానే ఉంటోంది. ఏది దారి? మనలో పరివర్తన ఎలా రావాలి?

**జీవితమే సాధన - నిత్య నివేదన :**

యాంత్రికంగా చేసుకుంటూ పోయే పనులు 'మీట'లు నొక్కినప్పుడు మాత్రమే పనిచేస్తాయి. సహజమే. సత్సంగాన్ని ఒక ప్రదేశంగానో, ఒక చోటుగానో ఎరుకలో ఉంచుకుంటున్నాము. మన ఆలోచనలు 'సత్యం'(సత్) అయి, మన భావనలు మనల్ని ఆ 'సత్యం' వైపు నడిపి, మన ప్రవర్తనలో ఆ 'సత్యం' వ్యక్తమయితే అంటే సత్ప్రవర్తన కలిగితే, మనం చేసే నివేదన, భజన, ఆరతి అన్నీ ఆ 'సత్యం' వైపు పరిభ్రమిస్తూ సదాచారంగా విలసిల్లితే అదీ నిజమైన సత్సంగానికి గుర్తు. మరి 'సత్' అంటే 'గురువే' కదా! గురువును మించిన 'సత్యం' ఈ సృష్టిలో ఏముంది? శిరిడీలో మాత్రమే 'సాధన' - మిగిలిన ప్రతీచోట నాతో ఇతరులకు మిగిలేది 'వేదన' అంటే ఎలా? మనం చేసే ప్రతి ఆలోచన, పని మన గురుచంద్రులను గుర్తుకు తెచ్చేదిగా మెలగాలి. 'సత్సంగం' (సంగము) చేస్తే మనలోని గురువనే 'సత్తువ' శోభించాలి. శంకరులు సౌందర్యలహరిలో అంటారు- 'జపో జల్ప శిల్పం సకలమపి ముద్రావిరచనా'.... అంటూ "నేను పలికే ప్రతి వాక్కు నీకు మంత్రమగుగాక, చేతి కదలికలు, పనులు ముద్రలు అగుగాక, ప్రతి అడుగు నీకు ప్రదక్షిణయై, నా కడుపున వేసిన ప్రతి పదార్థము నీకు నైవేద్యము అగుగాక, చివరకు నా విశ్రాంతి నీకు సాష్టాంగమగుగాక" అని. శంకరుల బాటకు - శరశ్చంద్రుల జీవితం సద్భాష్యం కదా! లేస్తే సాయి, శ్వాసిస్తే సాయి, ఆహారం స్వీకరిస్తే సాయి, ఆలోచిస్తే సాయి, తలిస్తే సాయి, తపిస్తే సాయి, తరించాలంటే సాయి. శ్రీసాయి, భగవాన్ రమణులు, గురుదేవులు అలా ఎవరిని దర్శించినా చిన్న చిన్న పనులు- విస్తరాకు కుట్టడం నుండి వెబ్ డిజైనింగ్ వరకు చేసే ప్రతి పనిలోనూ చక్కటి కౌశలము, పరిపూర్ణ సంబద్ధత కలిగి అత్యున్నతంగా చేయగలగడమే నిజమైన ఆధ్యాత్మికతకు గీటురాయి. గజిబిజిగా సాగే ఇరవైమూడు గంటల జీవనం, మన గంట ధ్యానానికి ఎన్నటికీ దోహదం చేయదని ఎందరో మహాత్ముల ఉవాచ. సత్సంగ ప్రాంగణంలో పళ్ళెం కడిగితే మన ఇంట్లో కడిగే పళ్ళాన్ని కడగడంలో ఇంకా 'నేర్పు'ను సాధిద్దాం. ఇంట్లో పళ్ళెం





ఛత్రపూర్ చేరారు. అక్కడ నివసించే మార్వాడీ కుటుంబాల వారందరూ కలిసి స్వామికి స్వాగతాంజలి సమర్పించారు. వారం రోజుల విడిది అనంతరం 'బ్రహ్మ' పట్టణంగా పిలువబడే బ్రహ్మపూర్(బరంపురం) చేరారు. అక్కడి నాయకులు, ప్రజలు, పర్లాకిమిడి మహారాజు స్వామివారి విడిదికై మరియు మూడు నెలల చాతుర్మాస్యదీక్షకు వలసిన ఏర్పాట్లు చేసి తరించారు. మహారాజు వినతి మేరకు స్వామివారు సనాతన ధర్మ సభను నిర్వహించారు.

ధర్మ స్వరూపులు, నడయాడేదైవం, మూర్తీభవించిన జ్ఞానం అయిన స్వామివారి చరణాలతో తెలుగునేల పులకించింది ఇచ్ఛాపురం చేరినవేళ. ఇచ్ఛాపురం, సోంపేట, పరువ, పలాస, టెక్కలి మీదుగా స్వామివారు శ్రీకాకుళం వేంచేసారు. శ్రీమహావిష్ణువు రెండవ అంశగా భావించే కూర్మావతారం దర్శనమిచ్చే 'శ్రీకూర్మ' క్షేత్రమును, అరసవెల్లి సూర్యనారాయణ క్షేత్రమును సందర్శించారు స్వామి. రెండవ శతాబ్దపు చారిత్రక ఛాయలు కనిపిస్తూ, ఏడవ శతాబ్దము నుండి ఎందరో మహితాత్ములు సందర్శించిన క్షేత్రమునకు స్వామివారి రాకతో మరింత పవిత్రత చేకూరింది. అశోకుని నుండి నాటి విజయనగర సామ్రాజ్యాధీశుల వరకు జగద్గురు చంద్రులను గౌరవించుకుని ఆశీస్సులను అందుకుంటూ ఉన్నారు. ప్రజలు ఆ మహితాత్ముల ఆగమనాన్ని భక్తిప్రపత్తులతో సద్వినియోగం చేసుకున్నారు. చీపురుపల్లి, నెల్లిమర్ల మీదుగా పరమాచార్యస్వామివారు అక్టోబర్ 15వ తేదీ నాటికి విజయనగరం చేరారు. విజయనగర సంస్థానాధీశులు, ప్రజలు కలిసి నాలుగు నెలల ముందుగానే స్వామివారి యాత్రకు స్వాగత ఏర్పాట్లు మొదలుపెట్టారు. స్వామివారు శ్రీకాకుళంలో ఉండగా వారిని తమ ప్రాంతంలో నవరాత్రి ఉత్సవాలను జరుపవలసిందిగా అభ్యర్థించారు. తొమ్మిది రోజుల స్వామివారి మౌన, ఉపవాస దీక్షలనడుమ ప్రతీరోజు జరిగే చంద్రమౌళీశ్వరసేవను వేలాదిమంది ప్రజలు దర్శించి మేరలేని ఆనందంలో ఓలలాడారు. విజయనగరం విడిదిలో స్వామివారు అక్కడి ఆరు దేవాలయాలను సందర్శించడము, పండిత సభను నిర్వహించడము, వేద విజ్ఞాన పరిషత్తును తమ చరణాలతో పవిత్రం చేయడము, 'వేదాల ప్రశస్తి'పై అనుగ్రహభాషణం చేయడము, మహారాణి శ్రీలలితకుమారిదేవి కుటుంబంతో కలిసి చేసిన పాదపూజను స్వీకరించడము, ఆంగ్ల కళాశాలను సందర్శించడము జరిగాయి. అద్వైతతత్త్వంపై ప్రజలను, పండితులను ఉద్దేశించి స్వామి అనుగ్రహభాషణం చేసారు. శివునికి, విష్ణువుకు గల అభేదస్థితిని వర్ణిస్తూ సమర్థరామదాస స్వామిని ప్రతీకగా తెలియచెప్పారు. జ్ఞానమార్గంలో సాగే అన్వేషికి గురు అనుగ్రహం తోడైన వేళ బంధనాలు తొలగి కైవల్యస్థితి



విశ్వాసముండి వెనుతిరుగనంతవరకు నేను నీ వెంటనే ఉంటాను. వెను తిరిగిన వేళ నేను అక్కడే స్థిరవాసమేర్పరుచుకుంటాను అన్నాడు. గోపాలుడు, షరతుకు అంగీకరించిన యువకుడు 'కంచి'వరకు తన విశ్వాసం నిలుపుకుని అమితానందంలో వెనుతిరిగి చూసాడు. గోపాలుడు అక్కడే విగ్రహమై నిలిచిపోయాడు. తర్వాత కాలంలో పూరీ రాజైన పురుషోత్తమ మహారాజు గోపాలుని పూరీకి తీసుకువచ్చి మందిరం నిర్మించినట్లు చారిత్రకులు చెబుతారు. ఇంకా ఈ కథకు రూపాంతరాలు వినిపిస్తుంటాయి. యువకుని మొక్కవోని విశ్వాసము, విశ్వసించిన వానికై కదిలివచ్చిన గోపాలుని ప్రేమ, కుల మత ధనము కంటే ఇచ్చిన మాటకు నిలబడడంలోని ప్రాధాన్యత అందుకై భగవంతుడు కదిలివచ్చిన వైనం మనం ఈ కథ ద్వారా తెలుసుకోగలము.

పూరీ జగన్నాథుని ప్రాంగణమునకు దగ్గరలోని చంద్రతలాబ్ తటాకములో స్నానమాచరించి అక్కడకు దగ్గరలో ఏర్పాటు చేసిన విడిదిలో పూరీలోని నాలుగు అద్వైతమఠాలు, పండితులు, రాజులు, ప్రభుత్వ అధికారులు, ప్రాంతీయుల స్వాగత సత్కారాలను అందుకున్నారు స్వామి. ఆదిశంకరులచే స్థాపింపబడ్డ గోవర్ధన మఠానికి ఉత్సవంగా తోడ్కొని వెళ్ళారు పూరీవాసులు. గోవర్ధన మఠవాసులు స్వామివారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి మఠ సింహాసన పరివేష్టితులను గావించారు. అక్కడికి వేం చేసిన నాలుగుమఠాల పీఠాధీశులు స్వామికి దండ ప్రణామాలర్పించారు. ఆనాడు మధ్యాహ్నం ఒంటిగంటకు స్వామి జగన్నాథ మందిర ప్రాంగణం, 'నీలాద్రి'ని చేరి బలభద్రా సమేత జగన్నాథుని దర్శించారు. తరువాత 'పూరీ'లోని ముక్తి మండప సభను చేరి అక్కడి సింహాసనమధిష్టించిన వేళ స్వామి వారిని దర్శించిన భక్తజనులు పులకాంకితులయ్యారు. ధర్మాచరణకు సంబంధించిన ఏ అంశంలోనైనా ఏకాభిప్రాయానికి రాలేని సమయంలో పూరీ చుట్టుప్రక్కల గల నాల్గు పీఠాధిపతులు అక్కడ చేరి శంకరులు స్థాపించిన నాల్గు పీఠములలోని ఏదేనీ ఆచార్యుల సలహాననుసరించి ఆచరించడం ఆనవాయితీ. ఇతర పీఠాధీశుల స్వాగతాంజలి, ప్రజల నమస్సుల అనంతరం స్వామివారి అనుగ్రహ భాషణంలో 'ముక్తి మండపసభ' గొప్పతనాన్ని, వేదసంరక్షణలో అక్కడి పాలకుల శ్రద్ధాభక్తులను స్వామి వారు ప్రశంసించారు. చిల్కా సరస్సు మీదుగా సాగిన వారి పదప్రస్థానం కఠిన వాతావరణంలోనూ, మిక్కిలి ఉష్ణోగ్రతల మధ్య, జన సంచారానికి నోచుకోని బాటల వెంట సాగింది. స్వామివారు, వారి పరివారం రోజుకు ఇరవై అయిదు మైళ్ళ చొప్పున మే 17వ తేదీనాటికి





కడగకుండా సత్సంగంలో కడగాలని చూస్తే అక్కడ ఎటూ సరిగా ఆ కార్యాన్ని నిర్వర్తించలేము. పళ్ళానికి పట్టిన మురికిని(జిడ్డును) వదిలిస్తూ మనసు (పట్టిన అసూయ, ద్వేషాలను, లోభ, మోహాల) మురికిని ఎలా వదిలించుకోవాలో ఆలోచించే ప్రయత్నం చేద్దాం.

'సాధన' జీవితంలో భాగమై, జీవితమే సాధనగా మారాలని ఆశిద్దాం. సర్వజీవుల భారాన్ని వహించే ఆ సద్గురు చంద్రుని 'సాధించుకునేందుకు' జీవితాన్ని ఒక పనిముట్టుగా మలుచుకునే యత్నం చేద్దాం. "ప్రపంచాన్నంతా గురువుగా భావించడం, జీవితాన్నంతా గురువుగా చూడటం, ప్రతి విషయం నుండీ, ప్రతి వ్యక్తి నుండీ నేర్చుకోవడం." ఇదీ మనకు గురుదేవులు చూపిన ఆనంద జీవన యానం. 'ప్లవ–దాటించునది' ప్రపంచాన్ని చుట్టబెడుతున్న పెంచీకట్లను దాటించి ఆనందపు ఉషోదయాలను ప్రసాదించగల్గినది కేవలం గురుస్మరణ మాత్రమే. గురుబంధువులకు 'ప్లవ' నామ సంవత్సర శుభాకాంక్షలు. సద్గురు చరణ ప్రాప్తిరస్తు...

**– గురుకృప**

## అన్వేషణా దృక్పథం

**గురుబంధువు :** గురూజీ! పెద్దపిల్లలు అంటే యుక్తవయస్సులో ఉన్న పిల్లలు, వాళ్ళకేమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు కూడా వాళ్ళని సాయి సచ్చరిత్ర పారాయణ చెయ్యమని కానీ, అలా ఏమీ చెప్పకూడదా అండీ?

**గురువుగారు :** ఆరోగ్యం బాగున్నా కూడా చెప్పకూడదు. సచ్చరిత్ర పారాయణ–పారాయణ అని నేనెప్పుడు చెప్పాను? పారాయణ అంటే అర్థం ఏమిటో చెప్పాను కదా! ఎప్పుడైనా పిల్లలు ఎవరైనా వచ్చి, "అమ్మా, నువ్వు సత్సంగానికి వెళుతుంటావు కదా, ఈ సాయిబాబా అంటే ఎవరు?" అని అన్నారనుకో, "ఈ పుస్తకం చదువు" అని సాయి సచ్చరిత్ర ఇవ్వండి. ఈ పుస్తకం చదవండి అని చెప్పండి, పారాయణ అనకండి. "దీన్ని ఇలా చదవాలి, ఇలా వేలు పెట్టుకోని ఇన్ని అధ్యాయాలు చదవాలి" అని అలా చెప్పకండి. "ముందు ఆయన గురించి చదువు. ఆయన గురించి మీకే తెలుస్తుంది." లేకపోతే, "ఇంటర్నెట్లో ఈ వెబ్‌పేజీ చూడండి. మీకు బాబా గురించి తెలుస్తుంది" అని చెప్పండి. ఒక సంగీత విద్వాంసుడి గురించో, ఒక పాప్‌గాయకుడి గురించో లేదా వేరే వ్యక్తుల గురించి ఎలాగయితే తెలుసుకుంటారో, అలాగే బాబా గురించి తెలుసుకుంటారు. నిజమైన పారాయణ



అంటే అదీ. **ఒక విషయం గురించి తెలుసుకోవాలి అనే జిజ్ఞాసతో చదివేటువంటిది పారాయణ.** అంతేకానీ, ఏదో అలవాటుగా వారం రోజుల్లో, రోజుకు నాలుగు అధ్యాయాలు చదవటం అనేటువంటిది పారాయణ కాదు, దానివల్ల ఏ మాత్రం ఉపయోగం లేదు. కాబట్టి వాళ్ళ ఆరోగ్యం బాగున్నా పారాయణ చెయ్యమని చెప్పకండి. అటువంటి పారాయణని ప్రోత్సహించకండి. దానివల్ల ఏం ఇబ్బంది లేదు, దాని వల్ల ఏం ఉపయోగమూలేదు. కానీ, దీన్ని పారాయణ అనకండి. మనస్సు మీద ఒక నియంత్రణ తెచ్చుకునేదాని కోసం చేసుకుంటున్నాం. అది పిల్లలకు పెట్టకండి. అదీ నేను చెప్పేది. ఎందుకు ఇంత చెప్పానంటే, పారాయణ తప్పు అని కాదు. పారాయణ చెయ్యొద్దనీ కాదు. నియమం పెట్టుకోవద్దనీ కాదు. పిల్లలకు అలవాటు చెయ్యొద్దు. పిల్లలకు, **ఆ అన్వేషణా దృక్పథాన్ని కలుగచేయండి.**

**గురుబంధువు :** ఒక అధ్యాయమో లేక ఒక పేరానో, అలా కూడా చెయ్యకూడదా అండీ!

**గురువుగారు :** ఒక్క పేరానా, ఒక్క వాక్యమా అని కాదమ్మా నేను చెప్పటం. ఇలా చెయ్యడం వలన మీరు వాళ్ళని ఏం చేస్తున్నారంటే ఒక రొటీనుకు అలవాటు చేస్తున్నారు. దాని బదులు, ఇంత కష్టపడే దానికంటే కూడాను, చక్కగా వాళ్ళలో ఆ అన్వేషణా దృక్పథాన్ని కలుగజేయండి. అప్పుడు మీరు ఒక నిజమైన ఉపాధ్యాయునిగా, ఒక మంచి తల్లిగా ఉండగలరు. వాళ్ళకు ఒక నియమంలాగా పెట్టి, "ఒక అధ్యాయం చదవరా, నీకు మేలు కలుగుతుంది. ఒక అయిదు వాక్యాలు చదవండ్రా!" అని చెప్పకండి. ఒక అధ్యాయము, ఒక వాక్యము, ఒక పుస్తకము–ఇక్కడ అవి కాదు ముఖ్యం. వాళ్ళల్లో ఎటువంటి జిజ్ఞాస లేకుండా, ఒకదాని గురించి ఒక అలవాటుగా ఒక పని చేయించటం తప్పు. అదీ నేను చెప్తుండేది. మీకు తెలుసు, **రోజూ నియమంగా పారాయణ చేసుకుంటే, మనకు మనసు మీద నియంత్రణ వస్తుంది.** అలా పెట్టుకోవటం వల్ల మంచి జరుగుతుందని మనకు తెలుసు, పిల్లలకేం తెలుస్తుందమ్మా పాపం? వాళ్ళకు అర్థంకాదు. ఎందుకు చదవాలి? "ఈ పది వాక్యాలు, ఈ అధ్యాయం చదివితే నాకు మేలు ఎలా జరుగుతుంది? దీనికీ, దానికి ఏమిటి సంబంధం?" పిల్లలకు ఆ రకంగా అర్థం కానటువంటిది, అర్థం లేనటువంటి వాటికి మన పిల్లల్ని అలవాటు చేస్తున్నాం. వాళ్ళకు **శాస్త్రీయ అన్వేషణ** అలవాటు చెయ్యండి. "బాబా సత్సంగానికి రాలేదనంటే పిల్లవాడు చెడిపోతున్నాడు" అనే భావంలో ఉండకూడదు. వాడు ఎందుకు చెడిపోతున్నాడనంటే, మీరు వాడిలో ఆ జిజ్ఞాసను కలుగచేయలేదు కనుక. వాడిలో ఆ అన్వేషణా



# గురుకృపాలహరి



సాధుజనులు ఆనంద మందిరాలు, సత్య సుఖస్వరూపులు, నానా విధాలైన ఆనందాలకు వారు కారణభూతులు. వారు విశ్రాంతికి విశ్రాంతభూతులు, తృప్తికి తృప్తి స్వరూపులు. ఇంతెందుకు, భక్తియొక్క వివిధ దశలు సాధుజనులుగా దర్శనమిస్తున్నాయి. ధర్మానికి వీరు ఉనికిపట్టులు. స్వరూపానికి స్వతంత్రభూతులు. పుణ్యం విషయంలో వీరే పవిత్ర పుణ్యక్షేత్రాలు. సాధుజనులు సమాధికి ఆటపట్టులు, వివేక భాండాగారాలు, సాయుజ్యముక్తికి సొంతదారులు. ఇంతేకాదు, సాధుజనులు సత్యానికి నిర్ణేతలు, సాధనకు ఫలప్రదాతలు, సిద్ధికి సిద్ధ స్వరూపులుగానూ, అలరారుతూ ఉన్నారు. దాసబోధ ద్వారా సమర్థ రామదాసస్వామి చూపిన అజరామరమైన బాట ఇది. స్వేచ్ఛానువాదంగా మానవజాతికి 'స్వేచ్ఛ'ను ప్రసాదించడానికి పూజ్యగురుదేవులు తెనిగించిన శోభ ఈ ఆప్తవాక్యాలు. ఇట్టి ఆప్తవాక్యాలే మమ్ము సంతపథంలో నడుస్తూ సదా మమ్ము ఆ సన్నిధానాలలో వసిస్తూ ఉండేలా చేసాయి. ఇది కేవలం గురు'కృప' మాత్రమే కానీ మరొటికాదు. పాదయాత్రతో భారతావనిని పునీతం గావించిన పరమాచార్యుల చరితను ఎందుకింత విస్తారంగా విశ్లేషించుకోవాలన్న సందేహం రావచ్చును. సద్గురుచంద్రులు మలయమారుతంలా మన చెంతకు వస్తే మనం మెలగవలసిన తీరును చరిత్ర చెపుతుంది. బాటను చూపుతుంది. 'ప్రేమ'ను కుసుమింప చేస్తుంది. 'ఆచరణా'లలో అంతరార్థాన్ని, శరణాగతిని నేర్పిస్తుంది. గురుచరణ తీర్థాన్ని తన్మయత్వంతో త్రాగడానికి వెళదామా... ఆలస్యమెందుకు.

మే 3వ తేదీ స్వామి సాక్షిగోపాల్‌ను దర్శించారు. ఇదొక అందమైన కథ. ఇద్దరు బ్రాహ్మణులు కంచి నుంచి కాశీకి పయనమయ్యారు. వారిలో ఒకరు వృద్ధుడు, ఒకరు యువకుడు. వృద్ధుడైన అతడు అనారోగ్యానికి గురి అయిన సమయంలో యువకుడు చేసిన సేవకు ప్రతిఫలంగా వారి స్వగ్రామం చేరాక తన కుమార్తెనిచ్చి పెండ్లి చేస్తానని మాట ఇచ్చాడు. మధురలోని గోపాలుని సన్నిధానం ముందు ఇచ్చిన ఆ మాటను నిలబెట్టుకోవడంలో వృద్ధుడు విఫలమయ్యాడు. తక్కువ కులమని, ధనవంతుడుకాడని ఆలోచించి తన కుమార్తెను ఇవ్వడానికి తటపటాయించాడు. రాజుకు ఫిర్యాదు చేయడంతో రాజు "సాక్షి"గా గోపాలుడినే తీసుకురమ్మన్నాడు. అశరీరవాణిలో మాట ఇచ్చిన గోపాలుడిని తోడు తీసుకురావడానికి పయనమయ్యాడు యువకుడు. యువకునితో రావడానికి సిద్ధపడ్డ గోపాలుడు ఒక షరతు పెట్టాడు.



ఇంద్రియాలన్నీ మన Voluntary Controlకు సంబంధించినవే కదా? గట్టిగా ప్రయత్నిస్తే వాటిని జయించవచ్చేమో! కానీ స్పర్శ అలా కాదు కదా! ఎంత ధ్యానంలో ఉన్నా, ఎవరైనా తాకితే బాహ్యస్మృతి కలుగుతుంది. చలి, వేడి ఉన్నాయి. వాటి ప్రభావాన్ని అసలు ఫీల్ అవకుండా ఉండటం చాలా కష్టం కదా!" అన్నాను. "నిజమే! దేహాత్మబుద్ధి పోనంతవరకు స్పర్శను జయించడం సాధ్యం కాదు. తాను 'ఈ దేహానికి పరిమితుడను కాను' అన్న జ్ఞానం సహజమైతే స్పర్శను కూడా జయించవచ్చు".

"మరి చాలామంది యోగులు హిమాలయాల్లో అక్కడా ఉంటూ చలికి ఏమాత్రమూ చలించకుండా ఉంటారే? వారి దేహ ఉష్ణోగ్రత కూడ తగ్గదని కదా అంటారు? మరి అలా చేసేవారంతా జీవన్ముక్తులేనంటారా?"

"అలా చేయగలిగేవారంతా కాదు. నిజానికి అది హఠయోగంలో చిన్నసిద్ధి! ఆపరేషను చేస్తున్నపుడు అనస్థీషియా (మత్తు) ఇచ్చినట్లు! మరి అనస్థీషియా ఇచ్చినా స్పర్శ ఉండదు కదా? అదీ జ్ఞానమే?" అన్నారు మాస్టర్ గారు.

**– సాధన సోపానాలు**

**సాయిప్రేమతుమ్మెద - మకరందము మాకిచ్చు దేవర**

**పదకవితాపితామహుడు అన్నమయ్య ఇలా అంటాడు "వలెనన్న వాడేబో వైష్ణవుడు. వలపుతేనెబో వైష్ణవము" అని. ఎవరైతే విష్ణువు కావాలనుకుంటాడో వాడు తన త్రికరణాలలో విష్ణువుని నిలుపుకుంటాడు. విష్ణుపాదాల నుండి ఉద్భవించే మకరందాన్ని మాత్రమే గ్రోలాలనుకునేవాడు వైష్ణవుడు. కేవలమాత్రాన ఊర్ధ్వపుండములు ధరించిన వైష్ణవుడు కాలేడంటారు అన్నమయ్య. అన్నమయ్య మాట వింటే సాలోచన మొదలయ్యింది. ఎవరు సాయిభక్తుడంటే అని... తన త్రికరణాలను శ్రీసాయికి అంకితం చేసిన నిజమైన సాయిభక్తులు మా గురుదేవులు. తుమ్మెదమాదిరి సాయిజ్ఞాన మధువును ఆస్వాదించిన సాయిపథగామి – మా గురుచంద్రులు.**





దృక్పథాన్ని మీరు కలుగచేయటం లేదు కనుక. ఒక్కొక్క పిల్లవాడికి ఒక్కోరకంగా కలుగచెయ్యాలి. ఎట్లా కలుగచెయ్యాలో అట్లా కలుగచెయ్యండి.

**గురుబంధువు :** అది తల్లిదండ్రుల బాధ్యతేనా? లేక బాబా బాధ్యతా?

**గురువుగారు : తల్లిదండ్రుల బాధ్యతే! బాబా బాధ్యత కూడా.** బాబా బాధ్యత కూడా మనం కొంచెం పంచుకుంటాం. దాంట్లో రెండున్నాయయ్యా! బాబా బాధ్యత అనుకున్నప్పుడు అసలు మనకు బాధే లేదు. మనం వాళ్ళని సత్సంగానికి పిలవాల్సిన అవసరం లేదు. పారాయణ చెయ్యమని చెప్పాల్సిన అవసరం లేదు. సత్సంగానికి రావడంలేదని బాధపడాల్సిన అవసరం లేదు. వాళ్ళకు అవసరమైనవి బాబా చూసుకుంటారు అని ఆనందంగా, వదిలేసి కేర్ ఫ్రీగా ఉండండి. అలా కాదూ, "తల్లిదండ్రులుగా మాకు ఒక బాధ్యత ఉంది కదా, వాళ్ళని సత్సంగానికి తీసుకుపోవాలి, బాబా గురించి చెప్పాలి, వాళ్ళ జీవితాన్ని సరైనటువంటి మార్గంలో పెట్టాలి అనే బాధ్యత మనకు ఉన్నది" అని అనుకున్నప్పుడు ఆ బాధ్యతను ఎలా చెయ్యాలి అనేది నేను చెప్తున్నాను, అంతే. ఇది చెయ్యమని కూడా నేను చెప్పటం లేదు. అలా ఈ ఒక్క విషయంలోనే కాకుండా, అన్ని విషయాలలోనూ బాబా మీద ఆధారపడగలిగితే, అసలు ఏం లేకుండా కేర్‌ఫ్రీగా వదిలేయండి.

**గురుబంధువు :** కానీ అది ఎలా చెయ్యాలండీ, ఎలా తెలియచెప్పాలండీ?

**గురువుగారు :** అలా కలుగచేయటానికి ప్రయత్నం చేస్తాం. మిగతావి నువ్వు చెప్పినట్లు, బాబాకు ప్రార్థన చెయ్యండి. అలా చెయ్యకుండా చేస్తే ఏం ఉపయోగం లేదు.

**గురుబంధువు :** పిల్లల్ని ఎప్పుడూ బాబా, గురువుగారి దృష్టిలో ఉండేలాగా ఎలా తయారుచేయాలి?

**గురువుగారు :** మీరేం తయారు చేయకండి. వాళ్ళ జోలికి పోవద్దు! వాళ్ళని స్వేచ్ఛగా, వికసించిన మనస్సుతో ఉండనివ్వండి. మీరు చేసేది మీరు చేసుకుంటుంటే మిమ్మల్ని చూసి, వాళ్ళకై వాళ్ళకే ఆ ఆసక్తి కలుగుతుంది.

**గురుబంధువు :** అంటే అక్కడి వాతావరణానికి వాళ్ళు...

**గురువుగారు :** ఆ వాతావరణం వల్ల వాళ్ళు సహజంగా ప్రభావితం అవుతారు. అంతవరకే. వాళ్ళకై వాళ్ళు ప్రభావితం కారు. ఇందులో కొంతమంది కారు. వాళ్ళ గురించి ఏమీ ఇబ్బంది పడకండి. ఆ సమయం వచ్చినప్పుడు బాబానే వాళ్ళను తీసుకొస్తారు అంతే! అంతే తప్పితే వాళ్ళకు రావాలని



చెప్పి నూరిపోసి, బలవంతంగా సత్సంగానికి తీసుకుపోవటం, అటువంటివి మాత్రం ఎప్పుడూ చెయ్యొద్దు. ఎందుకంటే వాళ్ళకు అర్థంకాదు. వాళ్ళకు ఆ అవసరం కలగాలి. ఆ అవసరం వచ్చినప్పుడు వాళ్ళు బాబా దగ్గరకు వస్తారు. లేదా మన ఇంట్లో కనుక సరైనటువంటి వాతావరణం ఉన్నట్లయితే, అప్పుడు ఎట్లాగైతే వాళ్ళు తల్లిదండ్రుల్ని, ఇతర బంధువుల్ని ప్రేమిస్తారో అట్లాగే బాబాను కూడా ప్రేమిస్తారు. బాబా వాళ్ళ కుటుంబంలో ఒక సభ్యుడిలాగా అయిపోతారు. అంతే తప్పితే, "బాబా అంటే దేవుడు, బాబాకు దణ్ణం పెట్టుకోవాలి, దణ్ణం పెట్టుకుంటే నువ్వు పరీక్షలో ఉత్తీర్ణుడవుతావు– లేకపోతే పరీక్ష తప్పుతావు" లాంటి భావాలు వాళ్ళ బుర్రల్లో నూరిపోయ్యకండి. ఇటువంటివి చెప్పొద్దు. వాళ్ళకు సత్సంగం పట్ల ఆసక్తి ఉంటే తీసుకుపోండి. వాళ్ళకు ఆసక్తిలేదు, "మేము రాము, మేము ఇక్కడ ఆడుకుంటాము" అని అంటే సంతోషంగా వదిలేసేయండి, అంతే. పిల్లల్ని ఎప్పుడూ బలవంతం చెయ్యొద్దు. **పిల్లలు మొగ్గల్లాంటి వాళ్ళు. మొగ్గకి ఉన్న రేకుల్ని పట్టుకుని విడదీస్తే అది పువ్వుకాదు. దానికై అది సహజంగా వికసించాలి. అలా వికసించటానికి అవసరమయ్యే పరిస్థితుల్ని, వాతావరణాన్ని మీరు కల్పించాలి. అంతవరకే మన బాధ్యత. వాళ్ళు ఎలా అవుతారనే విషయం బాబాకే వదిలిపెట్టండి.** వాళ్ళను స్వేచ్ఛగా పెరగనివ్వండి మనసులో. బ్రెయిన్ వాష్ చెయ్యొద్దు.

**గురుబంధువు :** సార్, బాబా కథలు అవి చదివినపుడు పాప కొన్ని సందేహాలు అడుగుతుంటుంది. ఉదాహరణకు, బాబాకు తెలుసు అని చెప్తున్నప్పుడు, బాబాకు ఎట్లా తెలుసు అని తను అడుగుతుంది. అప్పుడు నేను, 'బాబా దేవుడు' అనే చెప్తాను గురువుగారు. అప్పుడు తను, మరి బాబూజీ తాతయ్యకు కూడా తెలుసు కదా అని అంటుంది. నేను అట్లాగే చెప్తాను. అలా చెప్పటం సరైనదేనా?

**గురువుగారు :** "అలా ఎలా తెలుస్తుందమ్మా? నాకూ అర్థం కావటంలేదమ్మా, అదే మిస్టరీ! నువ్వు కూడా ఆలోచించు!" అని చెప్పు. "నిజమే కదా! కరెక్టే కదా! ఎలా తెలుస్తాయి? మనకు తెలియటంలేదు కదా! మరి బాబాకు తెలుస్తున్నాయి కదా! అవి ఎలా తెలుస్తున్నాయి?" అది తెలుసుకోవడానికే నేను బాబా దగ్గర పూజ చేసేది, నువ్వు కూడా ప్రయత్నం చెయ్యి!" అని చెప్పు. అలా అన్వేషణా దృక్పథాన్ని కలిగించండి. అంతే తప్పితే, సమాధానాలు ఇవ్వకండి. "ఆయన దేవుడు", ఆ అయితే ఏమిటి? దేవుడంటే ఏమిటో వాడికి తెలుసా? అదేదో ఒక సమాధానంలాగా మనం భావిస్తాము. నిజానికి అది సమాధానం కాదు! ఎందుకంటే నీకూ తెలీదు కనుక! తప్పించుకునేదానికోసంగా ఇచ్చిన





ప్రక్క భాగంలో ఉన్న రాధాకృష్ణగారి నడిగివచ్చిన సోదరుడు, "తాను ఉదయమే పూజ చేసి, ప్రసాదం పంపారట సార్, రాధాకృష్ణగారు" అన్నాడు. "ఊ! అదీ సంగతి!" అంటూ తల పంకిస్తూ, ఆ పళ్ళెం ప్రక్కన పెట్టేసి, నైవేద్యం పూర్తి చేసి, పూజ ముగించారు."అదీ సంగతి" అన్నారుగానీ, ఆ సంగతేమిటో చెప్పలేదు. కుతూహలంతో. పూజ అయీ అవడంతోనే, "నైవేద్యం విషయం ఏమిటి సార్? అలా అన్నారు?" అన్నాను. "ఆహా ఏం లేదు. మామూలుగా బాబాకు నైవేద్యం పెట్టకపోతే ఏ పదార్థాన్ని చూచినా, దాని రుచి మనసుకు రాదు. తినాలనిపించదు. అటువంటిది ఇందాక ఆ పళ్ళెం చూస్తుంటే, ప్రసాదంగా తీసుకోవాలనిపిస్తేనూ, అనుమానమొచ్చి అడిగాను. అంతే!" అన్నారు.

"అంటే అలా తినాలనిపించకూడదా సార్, నైవేద్యం?" అడిగాడొక సోదరుడు.

"మనమేదయినా పదార్థాన్ని చూడగానే దాని రుచిని మనస్సు వెంటనే ఊహించి అనుభవిస్తుంది. అందుకనే ఊరగాయనో, ఆవకాయనో చూడగానే నోట్లో నీరూరేది. మనం ఒక పదార్థాన్ని చూడగానేనో, లేకపోతే దాన్ని గురించి వింటేనో, ఆ పదార్థం రుచిని మనసు ఊహిస్తుందే... 'ఆ' భాగమే నిజానికి భగవంతుడికి చెందేది. నైవేద్యం ఇవ్వాల్సింది ఆ భాగాన్నే. అందుకే దేవాలయాల్లో – అక్కడా – నైవేద్యం తీసుకు వచ్చేటపుడు పళ్ళాలకు మూతవేస్తారు. తలుపులో, తెరో వేసిగాని నైవేద్యం పెట్టరు".

"మరి పూజారులు చూడవచ్చా?"

"సాంప్రదాయం ప్రకారమయితే పూజారి మంచి సాధన, అనుష్ఠానం చేసి జిహ్వను జయించినవాడై ఉండాలి కదా! ఏ పదార్థాన్ని చూసినా దాన్నొక కట్టెనో, రాయినో చూచినట్లు చూడగలగాలి. దాని రుచి ఎంతమాత్రం మనసుకు రాకూడదు. నైవేద్యం అయితేగానీ తినాలని కూడా అనిపించకూడదు. పూజ, అనుష్ఠానం శ్రద్ధగా చేస్తూపోతే క్రమంగా అది అలవాటవుతుంది."

"అయితే మామూలుగా నైవేద్యం పెట్టేదంతా..."

"ఆ స్థితిని పొందేందుకు అభ్యాసమే! సాధన చేయగా, చేయగా అదే వస్తుంది" అంటూ హాస్యంగా – "అలా కాకుండా పెట్టింది పెట్టినట్లు దేవుడు నిజంగా తినేసాడనుకో, ఒక్కడు కూడా టెంకాయ కొట్టడు!" అన్నారు నవ్వుల మధ్య. తర్వాత అందరూ భోజనాలకు వెళ్ళారు – ప్రసాదం తీసుకుని. ఆఖరున నేను లేస్తూ, "మామూలుగా అన్ని ఇంద్రియాలలోకి జిహ్వను జయించడం కష్టమంటారు. కానీ నాకేమనిపిస్తుందంటే అన్నింటికంటే స్పర్శను జయించడం కష్టమని. ఎందుకంటే మిగిలిన



కర్నూలుకు వెళ్ళాలని నిర్ణయించుకొని ఉంటే వారు తదుపారు చాతుర్మాస్యానికే చేరేవారు. విజయవాడ స్వామి బాధను చూసి మహాస్వామివారే వారికి చేయూతనివ్వదలచి వారిని పిలుచుకొని రావడానికి కారుని పంపారు. వారు సాక్షాత్ శంకరావతారులు కాబట్టి ఇది స్వామివారికి సాధ్యమైందని గ్రహించారు జనార్ధనానంద సరస్వతి స్వామి.

కాలినొప్పితో బాధపడుతున్న స్వామివారు అతికష్టంపై కారు ఎక్కి కూర్చున్నారు. కర్నూలుకు ప్రయాణించి పరమాచార్య స్వామివారి దివ్య సన్నిధికి చేరుకున్నారు. చాతుర్మాస్య సంకల్పంతో పాటు వారి కాలినరం బాధను కూడా మహాస్వామివారు కరుణతో తొలగించారు.

**– కంచి పరమాచార్య వైభవం నుండి**

## నైవేద్యం

ఈరోజు శ్రీరామనవమి. మామూలుగా అన్ని పండగల్లో మల్లె ఈ రోజంతా పూజ, ధ్యానం, పారాయణ మాస్టరుగారి రూంలో. ఉదయం 9 గంటలయింది. అందరూ వచ్చారు. మాస్టరుగారు పూజ ప్రారంభించారు. అంగన్యాస కరన్యాసాలతో సశాస్త్రీయంగా పూజ చేస్తున్నారు. మామూలుగా ఏ మాత్రం అర్థంకాని మంత్రాలు మాస్టర్‌గారి నోటివెంట వింటుంటే ఎంతో సులభంగా అర్థమౌతున్నాయి. 'అంతా తానే అయి ఉన్న' చైతన్యంతో తాదాత్మ్యం చెందడానికి ఎన్ని యుక్తులు, ఉపాయాలు ఆలోచించి పెట్టారబ్బా మనవాళ్ళు! పూజలో మాస్టర్‌గారి ఏకాగ్రత, ఆ సన్నిధిలో మామూలు కంటే ప్రత్యేకంగా అనుభవమవుతున్న 'వైబ్రేషన్స్'. "నీవు హరివే అయి హరిని పూజించు" అన్న మహాభారత వాక్యం గుర్తొస్తుంది–మాస్టర్‌గారు పూజ చేస్తుంటే. పన్నెండయింది. నైవేద్యం సమర్పిస్తూ... 'ఓం ప్రాణాయ స్వాహా ... ఓం అపానాయస్వాహా... ఓం వ్యానాయ స్వాహా...' అంటూ ఒకొక్క పళ్ళెంలోని నైవేద్యాన్ని భగవంతునికి స్వాహా కరన్యాసం చేస్తున్నారు. ఒక పళ్ళెంవైపుకు చెయ్యి ముందుకు వెళ్ళి, సడన్‌గా ఆగిపోయింది. ఆ నైవేద్యాన్ని ఒక్కసారిగా నిశితంగా చూచి, "ఇది ఎవరు పంపించారు?" అనడిగారు. "రాధాకృష్ణ మాస్టర్‌గారనుకుంటాను సార్" అన్నాడొక సోదరుడు. "రాధాకృష్ణగారే" ధృవీకరించాడు మరొక సోదరుడు. "నీవు పోయి రాధాకృష్ణనడుగు. ఇది నైవేద్యంగా పంపాడా లేకపోతే పూజచేసి, ప్రసాదంగా పంపాడా అని" అన్నారా సోదరునితో మాస్టర్‌గారు.

మాస్టర్‌గారి రూం ఆ ఊర్లో ఒక మందిరం. దేవాలయానికి ఎవరైనా నైవేద్యం పంపుతారుగానీ, ప్రసాదం ఎవరు పంపుతారు? అయినా ఈ అనుమానం మాస్టర్‌గారికి ఇప్పుడెందుకొచ్చిందో?





సమాధానం అది, "నిజమేనమ్మా! ఇవన్నీ బాబాకు ఎలా తెలుస్తాయో నాకూ అర్థం కావడం లేదు. ఆయనకు అవన్నీ ఎలా తెలుస్తాయో తెలుసుకోవడానికే నేను సత్సంగానికి వెళుతుంటాను. దాని గురించి నాకు తెలియచెయ్యమనే, నేను రోజూ బాబాను ప్రార్థిస్తుంటాను, సచ్చరిత్ర చదువుతాను. నువ్వు కూడా ప్రయత్నం చేయి. నాకంటే ముందు నువ్వు తెలుసుకుంటావేమో!" అలా వాళ్ళలో ఆ అన్వేషణ కలుగచేయండి. వాళ్ళను ఆలోచించనివ్వండి. వాళ్ళను అన్వేషించనివ్వండి, పిల్లలకు అది నేర్పించాలి. అంతే తప్పితే, వాళ్ళ అన్వేషణని ఆపకండి. "ఆయన దేవుడు. ఆయనకు అన్నీ తెలుస్తాయి" అని వాళ్ళకు ఎందుకు చెప్పాలి? 'దేవుడు' అనే ఇంకో సిద్ధాంతాన్ని వాళ్ళకు నూరిపోస్తున్నాము. **వాళ్ళకు భావాల్ని, సిద్ధాంతాలను ఇవ్వకండి. అన్వేషణను ఇవ్వండి, ఆలోచించనివ్వండి, ప్రశ్నించనివ్వండి.** **– శ్రీబాబూజీ**

## సద్గురు సమ్మోహనం - సాయినామ జగన్మోహనం

దొంగ గురువులకంతా ఇద్దరు, ముగ్గురు ఆడవాళ్ళు ఉంటారు. కానీ, పెళ్ళి అయినట్లు అంతా నటన చేసి ఇదంతా చేస్తుంటారు. అది కూడా నా మనసులో ఉందన్నమాట. అట్లా కాకుండా ఈయన పెళ్ళి చేసుకొని ఉండేటప్పటికి అరే, ఇంత డిఫరెంట్‌గా ఉన్నాడే మనం అనుకున్న కాన్సెప్ట్‌కి. గడ్డంలేదు, మీసంలేదు, కాషాయంలేదు, పైగా మ్యారీడ్ పర్సన్. చూస్తే స్ఫురద్రూపిలాగ ఉన్నారు. అందరూ వచ్చి కూర్చున్నారు. పాదనమస్కారం చేసుకొని ఊదీ పెట్టించుకొనిపోతున్నారు. ఏమీ మాట్లాడటంలేదు. పదినిమిషాలు చూశాను. ఏమీ మాట్లాడటంలేదు. ఈయన ఊదీ పెడుతున్నాడు – పోతున్నారు. పోయి మాట్లాడి చూస్తాం అని చెప్పి అనుకున్నా చూడండి... గురువుగారిని మాట్లాడిచ్చేదానికి నేను ఒక రౌడీలాగా వెళ్ళాను. నిజంగా చెప్పాలంటే Incident అంతా Graphicalగా Describe చేస్తున్నా ఎందుకంటే అది అవసరం. Last Stages కి వస్తే గురువుగారి దగ్గర నోట్లోంచి మాటరాదు ఏమి అడుగుదామన్నా. అటువంటి స్థితినాది. మొదట్లో ఎట్లా ఉన్నానో చూడండి, ఏమీ లెక్కలేదు 200, 500 మంది గురుబంధువులు ఉన్నారు. అక్కడ కూర్చున్నాడాయన. భయం ఏమీ లేకుండా నేరుగా ఆయన దగ్గరకి పోయినా, పోయి స్వామీ... మేము వచ్చి మూడు రోజులయింది. మీరు ఇప్పుడు దర్శనం ఇస్తున్నారు. ఏంటీ ఏమీ మాట్లాడటంలేదు మీరు. ఏవన్నా మాట్లాడండి అని అడిగా. అట్లా రఫ్‌గా అడిగేటప్పటికి ఆ స్వామి సన్నటి చిరునవ్వు నవ్వాడు. నేను



Expect చేసింది ఏంటంటే, దొంగస్వామి గనక అయినట్టయితే నేను అడిగిన దానికి, రేయ్ సుబ్బారావ్ అనేసుండేవాడు (సైగలతో) రేయ్ సుబ్బారావ్ అని కాలర్ పట్టుకొని వాడిని బయటకు నెట్టేసేయండనేవాడు. పబ్లిక్‌గా ఇంత గురుబంధువుల మధ్య ఇట్లా రఫ్‌గా మాట్లాడితే... అంతే కదా! రేయ్ సుబ్బారావ్ అని పోవయ్యా అని, తీసుకొని బయటకు నెట్టేసేవాళ్ళు కదా! చిరునవ్వు నవ్వారు... చిరునవ్వు నవ్వేసరికి నేను స్టన్ అయినా అరే! ఏందీ ఈయన, నేనింత రఫ్‌గా మాట్లాడినా ఆయన ఏమీ కోపం తెచ్చుకోకుండా... at least కోపం అన్నా తెచ్చుకోవాలి బయటకునెట్టేయకపోయినా, కోపం అన్నా తెచ్చుకోవాలి. కోపం కూడా లేదు స్వామికి. డిఫరెంట్‌గా ఉన్నాడే అనిపించింది నాకు. గురువు–ఆ రూపం–చిరునవ్వు చూసిన తర్వాత నాకు సమ్మోహనంగా కనపడ్డాడు ఆయన. నాకు మిమ్మల్ని చూసిన తర్వాత, మీ రూపాన్ని చూసిన తర్వాత నాకు మీ మీద ఒక శ్లోకం, పాట పాడాలనిపిస్తుంది. పాడమంటారా? అని అడిగాను గురువుగారిని. చూడండీ! దానికీ ఆయన ఏమీ మాట్లాడల, చిరునవ్వు నవ్వారు. దానికి కూడా చిరునవ్వే. అట్టయితే స్వామీ మీరు దీనికి కూడా చిరునవ్వు నవ్వుతున్నారు నేను ముఖం మీద అడిగా, నేను ఒక పాట పాడతాను. ఇదిగో ఈ శ్లోకం సాయిపథం పుస్తకంలో ఉంది. ఒక శ్లోకం, దానికి ఒక పదం 'సమ్మోహన రూపాయ' అని జత చేసి "సురటి" అనే ఒక మంగళకరమైన రాగంలో నేను మీకు పాడాలనిపిస్తుంది. మిమ్మల్ని చూసిన తర్వాత, సమ్మోహన రూపాన్ని చూసిన తర్వాత అని చెప్పి ఆ శ్లోకం "సమ్మోహన రూపాయ..." అని పాడాను. అది First introduction with గురువుగారు...

"నేను ఏమీ నమస్కారం ఏమీ పెట్టలేదు. కానీ వెనక్కుపోయి కూర్చుని, ఆలోచన చేస్తున్నా, ఏందీ! మనం ఇట్టా అనుకున్నాం. గురువుగారు ఇట్లా ఉన్నారే Differentగా" అని ఆలోచిస్తున్నా.

*– నామం 'జగన్మోహన్ రెడ్డి' గారితో ఆడియో సంభాషణ*

***నాకు తెలిసిన బాబాపథం ఇది. మనలో అవగాహన, మనలో ఉండే మానవత్వం, మనలో ఉండే*** sense of responsibility, sense of obligation to ourselves, to the people around us, to the society. ***– శ్రీబాబూజీ***





# సన్యాసి సంకల్పం

ఒకసారి పరమాచార్య స్వామివారు ఆంధ్రదేశంలోని కర్నూలులో చాతుర్మాస్యం చేస్తున్నారు. పరమాచార్య స్వామివారిని సాక్షాత్ ఈశ్వరస్వరూపంగా భావించే శ్రీజనార్ధనానంద సరస్వతి అనబడే సన్యాసి ఒకరు ఈ పుణ్యదినాలలో మహాస్వామివారితో గడపాలని నిశ్చయించుకున్నారు. వారు పాదయాత్రగా విజయవాడ నుండి బయలుదేరి వస్తున్నారని మహాస్వామివారికి కబురందింది. ఆ విజయవాడ స్వామి పాదయాత్ర మొదలుపెట్టిన రెండుమూడు రోజులకే, పరమాచార్య స్వామివారు మఠంలో పనిచేస్తున్న శ్రీఏకాంబరం మరియు శ్రీమెట్టూర్ రాజులను ఒక కారులో విజయవాడ వెళ్ళవలసినదిగా ఆదేశించారు. అలాగే పూజ్యశ్రీ విజయవాడ స్వామివారిని కలిసి, వారిని కారులో ఇక్కడికి తీసుకురావలసిందిగా చెప్పారు. అక్కడున్న భక్తులు ఈ మాటలను విని అయోమయంలో పడ్డారు. సన్యాసులు కారులో తిరగడం మహాస్వామివారు ఎన్నటికీ ఒప్పుకోరు. అలా చేయమని ఆదేశించరు కూడా. ఎందుకంటే అది సన్యాసధర్మానికి విరుద్ధం కనుక.

ఆ విజయవాడ స్వామివారిని ఎలా కలుసుకోవాలో వీరికి తెలియదు. జనార్ధనానంద సరస్వతి స్వామివారు తమ పర్యటనను ముందుగానే ప్రణాళిక వేసుకోలేదు. కనుక వార్తాపత్రికలలో కూడా ఎక్కడా సమాచారము లేదు. వారిద్దరూ గుంటూరు చేరుకొని చుట్టుప్రక్కల ప్రాంతాలలో వెదకసాగారు. చివరికి వారికి ఆ స్వామివారు శివపురం అనే ఒక చిన్న గ్రామంలో తారసపడ్డారు. వచ్చినవారి నోటివెంట పరమాచార్య స్వామివారి ఆదేశాన్ని వినగానే విజయవాడ స్వామివారు అమితాశ్చర్యానికి లోనయ్యారు. ఆనందంతో, సంభ్రమాశ్చర్యాలతో పరమాచార్య స్వామివారిని సాక్షాత్తు ఆ కైలాస వాసి పరమేశ్వరుడే అని వేనోళ్ళ కొనియాడారు.

మహాస్వామివారిని దర్శించాలనే కోరికతో ఆ ముందురోజు వరకు కర్నూలువైపు పాదయాత్ర చేసారు. హఠాత్తుగా కాలినరం ముడిపడి ఇబ్బంది పెట్టడంతో శివపురంలో ఆగవలసి వచ్చింది. చాలా ఆందోళన చెందిన స్వామివారు మహాస్వామివారిని ఇలా కొనియాడారు. "ఈశ్వరా! కైలాసనాధుడవైన నీకు కనీసం ఒక ముసలిఎద్దు అయినా వాహనంగా ఉంది. కానీ ఇపుడు కంచినాధుడుగా పరమాచార్యులుగా వచ్చిన నీవు, ఉన్న ఆ ఎద్దును కూడా వదిలిపెట్టి మొత్తం దేశం అంతా పాదచారియై తిరగడానికి నిర్ణయించుకున్నావు". వారు చికిత్స తీసుకొని పాదయాత్రగానే



# భాగవత దివ్యజీవన మార్గము

"ధర్మరాజా నీకు వయస్సు వచ్చినప్పటి నుండి నిన్నే రాజుగా భావించుకొంటున్నారు ఈ భూమి ప్రజలు! ఒకప్పుడు నీవు సింహాసనం మీద ఉండవచ్చు. కాల ప్రభావం వల్ల ఇంకొక్కపుడు లేకపోవచ్చు. కాని ప్రజలు నిన్ను తమ రాజుగా చూస్తూనే ఉన్నారు. నీవు వారి హృదయాలను పరిపాలిస్తూనే ఉన్నావు. ఒక రకంగా మేము చేసింది ప్రజాభీష్టాన్ని నెరవేర్చడమే!"

పులకిత గాత్రడవుతూ ఇలా అన్నాడు ధర్మజుడు : "గోపాలా! నా అనుభవంలో నీవే ఈ ప్రజలు. ఈ ప్రజలే నీవు! నీవు సర్వాంతర్యామివి. సకల జనుల హృదయ నివాసివి! నీవే కాలము. నీవే ఈ సర్వమూ! అట్టి నిన్ను ఒక వ్యక్తిగా, ఒక బంధువునిగా, ఒక చెలికాడుగా, ఒక మంత్రిగా, ఒక శ్రేయోభిలాషిగా, ఒక గురుమూర్తిగా పొందిన, పొందగలిగిన మేము ఎంతటి అదృష్టవంతులం. ఎంతటి ధన్యజీవులం!"

ఈ మా జీవితాల్లో ఎన్ని ఘట్టాలు! ఎన్నెన్ని ఘట్టాలు! ఎటువంటి ఘట్టాలు! ఎంతటి ఘట్టాలు నడిచాయి నడుస్తున్నాయి! అయినా వాటన్నింటి మీదుగా మేము నడిచి రాగలిగాము అంటే, అది మా ప్రయోజకత్వం కాదు. మా సాధనా బలం కూడా కాదు. కేవలం, కేవలం నీ సాహచర్యమే మమ్మల్ని నడిపించింది. నీ సాహచర్యంలోని ఆ తీపిని అనుభవించడానికే! ప్రజల రూపంలోనున్న నిన్ను ఆరాధించి తరించడానికే. ఈ విశ్వరూపంలో నిన్ను నిండుగా దర్శించి, తృప్తిగా సేవించి హాయిగా నీలోని ఆ **'హాయి'**గా నిలచిపోవడానికే! 'అధికారం, నీవప్పగించిన ఈ అధికారం కేవలం పవిత్రమైన ఒకానొక బాధ్యత. నీవుగా నాకు నిర్దేశించిన ఒకానొక విశేషమయిన కర్తవ్యం. నీ అడుగుజాడల్లో నడుస్తూ, నీకు తగినట్లుగా, ఈ కర్తవ్యాన్ని నిర్వహిస్తూ, నీ సంకల్పం మేరకు ముందుకు సాగుతాను.

పరీక్షిత్తుకు ఈ అధికారాన్ని, పవిత్రమయిన ఈ అవకాశాన్ని అందించేటంతవరకు సాగుతాను. నీ కరుణా విశేషాన ఒక సత్యాన్ని పూర్తిగా గ్రహించాను. పదవులూ, అధికారాలు అంటే వ్యామోహపడటం ఎంత తప్పో, వాటిని వద్దు పొమ్మనడం కూడా అంతే తప్పు. అది పదవో, బాధ్యతో పెద్దదో చిన్నదో ఏదయితేనేం నీవప్పగించినది! నీ ప్రసాదం! నీ అనుగ్రహం! నీ ఆదేశం! దానిని నీకు తగినట్లుగా నీకు ముచ్చట కలిగేటట్లుగా నిర్వహించడమే చేయవలసినది అని నేను తెలుసుకున్నాను. నేను తేరుకున్నాను. నేను నిన్ను చేరుకున్నాను. నేను నిన్ను చేరుతున్నాను".

*– జగద్గురుపీఠం రచనల నుండి*





# ధర్మానికి ఆకారం శాస్త్రాలకు ఆధారం

"రామో విగ్రహవాన్ ధర్మః" ('రాముడు మూర్తీభవించిన ధర్మము') అన్నాడు వాల్మీకిమహర్షి. ఈ విశేషణంతో శ్రీరామున్నొక్కణ్ణే గాక ఇంకొకర్ని కూడా కీర్తించాడాయన! 'ఏష విగ్రహవాన్ ధర్మః' అని విశ్వామిత్ర మహర్షిని సంభావించాడు. విశ్వామిత్రుడు ధర్మవిగ్రహుడు గనుక, ఆయన సచ్ఛిష్యుడైన శ్రీరాముడూ ధర్మస్వరూపుడయినాడు. రాముని తనతో యజ్ఞరక్షణకు పంపమని అడుగుతూ విశ్వామిత్రుడు, "రాముడు నా గుప్తమయిన రక్షణలో తన స్వతేజస్సుతో దుర్మార్గులయిన రాక్షసులనందరినీ నాశనము చేయ సమర్థుడు. ఈ రామునికి మూడులోకాల్లోనూ ప్రఖ్యాతిగలుగునట్లు నానా విధాలయిన శ్రేయస్సును ఇచ్చెదను" **(వాల్మీకి రామాయణము, బాలకాండ, 19–9–10)** అని దశరథునికి అభయమిచ్చాడు. ఆ ప్రతిజ్ఞలోని గంభీరతను అర్థం చేసుకోలేక, రాముని యజ్ఞరక్షణకు పంపడానికి వెనుకాడుతున్న దశరథునికి రాజగురువైన వశిష్ఠుడు, "రాముడు అస్త్రముల యందు సమర్థుడుకానీ, కాకపోనీ, విశ్వామిత్రునిచే రక్షింపబడియున్నంత వరకు – అగ్నిహోత్రునిచే రక్షింపబడుతున్న అమృతం వలె – ఈతనికి రాక్షసులు ఎంత మాత్రం కీడుచేయలేరు. ఈ విశ్వామిత్రుడు ఆకారము నొందిన ధర్మము... ఆయన తానే ఆ రాక్షసులనందరినీ సంహరింప సమర్థుడయినా, నీ కొడుకుకు మేలు చేయటానికే నిన్ను యాచిస్తున్నాడు..." అని హితవు చెప్పాడు. సద్గురుమూర్తి అయిన విశ్వామిత్రమహర్షి అనుగ్రహం అవతారమూర్తియైన శ్రీరామునికి రక్షణయై ధర్మసంస్థాపన చేసింది. "వేదైశ్చసంమితమ్" అని గ్రంథ ప్రారంభంలోనే వాల్మీకి ప్రకటించిన రామాయణంలో అంతర్లీనంగా దర్శనమిచ్చే ఆధ్యాత్మిక రహస్యం!

శ్రీరాముని ప్రతిభకు కర్తయైన విశ్వామిత్ర మహర్షి రామచరితంలో ఎలా 'గుప్తంగా' ద్యోతకమవుతాడో, అలానే శ్రీసాయినాథుని ప్రతిభకు మూలమైన శ్రీసాయిబాబా గురువు కూడా శ్రీసాయిచరిత్రలో, ఆ నేపథ్యంలోనే దర్శనమిస్తారు. ఈ విషయాన్ని శ్రీసాయి నిర్ద్వంద్వంగా తెలియజెప్పారు కూడా. "నా గురువు నన్నిలా ఆశీర్వదించారు. 'నీవెక్కడున్నా సరే ఇక్కడగాని, సప్తసముద్రాలకావల గాని – నేనెప్పుడూ నీ వెంటనే ఉంటాను! తాబేలు తన మనోనేత్రంతోనే తన బిడ్డలనెలా రక్షిస్తుందని చెబుతారో అలానే, నేను నా (మనో) దృష్టి చేతనే నిన్ను కాపాడుతాను!' అని. ఈనాటి నా యీ ప్రతిభకంతకూ కర్తలువారే! ఆయన ఆశీస్సుల ఫలితమే ఇదంతా!" ఇది అనాదిగా, అనుశ్రుతంగా వస్తున్న ఆధ్యాత్మిక సంప్రదాయం; ఆదర్శం కూడా!



'గృహస్థమాశ్రిత్యవర్తంతేసర్వాశ్రమా'. గృహస్థుని ఆశ్రయించుకొని మిగిలిన మూడు – బ్రహ్మచర్య వానప్రస్థ సన్యాసాశ్రమాలు ఉంటాయి. ఎందుకని? "యస్మాత్రయో ప్యాశ్రమిణో జ్ఞానేనానేన చాన్యహం, గృహస్థేనైవధార్యంతే" (మనుస్మృతి), అంటే, 'గృహస్థు తక్కిన మూడు ఆశ్రమాల వారిని అన్నపానీయాలిచ్చి ప్రతిదినమూ పోషిస్తున్నాడు గనుక!' అందుకనే అన్ని ఆశ్రమాలలో గృహస్థాశ్రమం శ్రేష్ఠమని చెప్పబడింది. కాని, గృహస్థు తన ధర్మాన్ని సక్రమంగా ఆదర్శవంతంగా ఆచరించగలిగే స్ఫూర్తిని, బలాన్ని మిగిలిన మూడు ఆశ్రమాలు ఇస్తాయి. సమాజానికి ధర్మాచరణను నిర్దేశించి హితవు చేస్తున్నందునే తక్కిన మూడు ఆశ్రమాలను పోషించాల్సిన బాధ్యత గృహస్థుకుంది. గృహస్థాశ్రమం జీవులకు ఆహారాన్నందించే పంటచేను వంటిదైతే, ఆచార్యులు, ఋషిగణమూ ఆ చేనును రక్షించే కంచెవంటివారన్నమాట. కంచె బలహీనమయితే పంట నాశనమవుతుంది. అందుకనే యతిరూపధారి అయిన శ్రీసాయి అవతారకార్యంలో అసలైన ఆధ్యాత్మిక సత్సాంప్రదాయ రక్షణ, సద్గురు సంప్రదాయ స్థాపన అత్యంత ముఖ్యాంశాలుగా దర్శనమిస్తాయి.

శ్రీసాయి ఇటు హిందూ సాంప్రదాయంలోని సాధు ధర్మాచరణను, అటు ముస్లిం సాంప్రదాయంలోని ఫకీరు ధర్మాలను సంతరించుకొని ప్రకటమయ్యారు. సన్యాసి తన పూర్వాశ్రమనామాన్ని, వివరాలను వెల్లడి చేయరాదని సత్సంప్రదాయం. "విద్వాన్స్వదేశముత్సృజ్యసంన్యాసానంతరం స్వతః కారాగార వినుర్ముక్తచోరవత్ దూరతో వసేత్" ('పరివ్రాజకుడైన విద్వాంసుడు తనకు పరిచయం గల ప్రదేశాన్ని త్యజించి ఖైదు నుండి విడుదలైన దొంగవలె దూరంగా వెళ్ళి నివసించును') అని శృతి చెప్పినట్లు, శ్రీసాయి కూడా తన ఊరు కాని, పేరు కానీ, పుట్టుపూర్వోత్తరాలు కానీ ఎన్నడూ ఎవ్వరికీ వెల్లడి చెయ్యలేదు. హిందూ ముస్లిం సాంప్రదాయాల మేలు కలయికగ భావింపబడే సూఫీ సాంప్రదాయంలోని ఫకీర్లను, 'సాయ్' అని పిలిచే ఉత్తర భారతదేశ సాంప్రదాయాన్ననుసరించి ప్రజలే ఆయన్ను 'సాయి' అని పిలిచారు. బాబా పలికారు! ఇక, శ్రీసాయి జన్మవృత్తాంతాన్ని గూర్చి 'ప్రచారం'లో ఉన్న కథనాలన్నీ కేవలం ఆయా కథకుల స్వకపోల కల్పితాలు, నిరాధారాలు!

శ్రీ సాయి ప్రథమంగా రమారమి 1870–75 మధ్యకాలంలో సుమారు ఇరవై ఏళ్ళ యువకునిగా శిరిడీ గ్రామం బయటనున్న వేపచెట్టు పరిసరాలలో సంచరిస్తూ కనిపించారు. అప్పుడాయన పద్ధతి!

**అనరగ్ని రనికేతస్స్యా గ్రామ మన్నార్థమాశ్రయేత్। ఉపేక్షకో సంకుసుకో మునిర్భావ సమాహితః ॥**
**కపాలం వృక్షమూలాని కుచేలమసహాయతా। సమతాచైవ సర్వస్మిన్నేన్ముక్తస్య లక్షణమ్ ॥**





కేవలం పొగాకు మాత్రమే.

కొన్ని సంప్రదాయాలకు చెందిన ముస్లిం ఫకీర్లలో, షేగాం శ్రీగజానన్ మహరాజ్ వంటి అవధూతలు సాధుసత్పురుషులలో, ముఖ్యంగా ఉత్తర భారతదేశంలో ఈ చిలుం పీల్చే సంప్రదాయం కనిపిస్తుంది. ఆ మహాత్ములు చిలుం పీల్చడానికి వెనుకవున్న ఆధ్యాత్మిక రహస్యాన్ని గోప్యంగానే వుంచారు.

బాబా చరిత్ర నిశితంగా పరిశీలిస్తే బాబాకు 'చిలుం' పీల్చడం కేవలం ఒక "అభ్యాసం" (అలవాటు) మాత్రం కాదని స్పష్టమవుతుంది. బాబా తాము చిలుం పీల్చేటప్పుడు తామొక్కరే పీల్చేవారు కాదు. సామాన్యంగా మసీదులో వున్న భక్తులకు కూడా అందించేవారు. జాతి మత కుల విచక్షణ లేకుండా, నిష్ఠాచారాల పట్టింపులేకుండా అక్కడున్న భక్తులందరూ బాబా ప్రసాదంగా ఆ చిలుం సేవించేవారు. బాబా చేతిగుండా అలా చిలుం పీల్చిన భక్తులెందరికో, ఆ సమయంలో ఎన్నో అద్భుత అనుభవాలు కలిగేవి. కొందరికి తామెంతో కాలంగా బాధపడుతున్న దీర్ఘవ్యాధులు, చిలుం పీల్చిన క్షణంలో మటుమాయమయ్యేవి. మరికొంతమందికి తమ మనస్సులోని సందేహాలు విచిత్రంగా సమాధానపడేవి. ఇంకొందరికి అద్భుతమైన ఆధ్యాత్మికానుభూతులు కలిగేవి.

బాబాకు వలె చిలుం పీల్చే, అభ్యాసమున్న శ్రీమాధవనాధ్ మహరాజ్ అనే మహాత్ముడు ఒకసారి శిరిడీకి వచ్చి బాబాను దర్శించాడు. బాబా ఆ మహాత్మునికి చిలుం అందించి, ఆయన చిలుం పీలుస్తుండగా, "అలా కాదు చిలుం పీల్చడం! అజ్ఞానమనే పొగాకును గురుభక్తియనే అగ్నితో వెలిగించి చిలుం పీల్చి బయటకు వదిలిన పొగ ఆకాశంలో (గాలిలో) కలిసిపోయినట్లు, మన అహంకారం కూడా పరమాత్మలో కలిసిపోతుంది" అని అన్నారు. ఆ లీలలన్నీ చూస్తూ, శ్రీసాయి వంటి సమర్థ సద్గురువుల విషయంలో, సామాన్యంగా దురభ్యాసాలుగా మనం తలిచే చర్యలు కూడా మహిమాన్వితమైన "యోగభ్యాసాలు"గా, ఆధ్యాత్మిక ప్రబోధాన్నందించే సాధనాలుగా మారిపోతాయన్న సత్యం అవగతమవుతుంది.

**– శ్రీబాబూజీ, జిజ్ఞాసాపథం నుండి**

*ఈ రిచ్యువల్స్‌కు అతీతంగా ఉండేటటువంటి ఏదైనా రిచ్యువల్ చేసినా, అది ఈ స్పిరిట్‌ను ఎక్స్‌ప్రెస్ చేయాలి. రిచ్యువల్స్ తప్పని నేననడం లేదు. కానీ, ఈ స్పిరిట్‌ను ఎక్స్‌ప్రెస్ చేస్తుందా, లేదా అని చూసుకోవాలి. ప్రశ్నలు ఉదయిస్తున్నాయనంటే మనం సరైన పంథాలో పోవడం లేదు. అది సరైన పంథానో, కాదో కూడా నాకు తెలియదు. నేను అనుకున్న పంథా మాత్రం కాదది. అది తప్పో, రైటో నాకు తెలియదు. అది సరైన పంథా కాదని మాత్రం ఎందుకనాలి? అయ్యుండవచ్చు. కానీ అది నాకు నచ్చిన పంథా మాత్రం కాదు. నాకు తెలిసినంతలో అది బాబాకు నచ్చిన పంథా కూడా కాదు.*



శ్యామలాదేవి అనీ, శ్రీరాముడు లలితాంబ" యనే రహస్యాన్ని ఉపదేశిస్తున్నది. ఇలా వివిధ గ్రంథాలు వాటి వాటి మతబేధాల ననుసరించి శ్రీరాముణ్ని ఆయా ఉపాసనా దైవంగా, సర్వదేవాత్మకుడుగా, పరబ్రహ్మ స్వరూపుడుగా వర్ణించాయి.

ఇంతకీ 'రామ' పదంచే ఉపాసింపబడే మూర్తి ఎవరు? దశరథ కుమారుడైన రాముడా? బ్రహ్మా? విష్ణువా? శివుడా? పరాశక్తా? లేకపోతే నిర్గుణ నిరాకారమైన చైతన్యమా? అని ప్రశ్నించుకొంటే, ఈ ప్రశ్నకు సమాధానంగా పైన చెప్పిన వివిధ అర్థాలను సమన్వయిస్తూ, 'రామరహస్యోపనిషత్తు' ఇట్లా చెబుతున్నది. "రమంతే యోగినో నంతే నిత్యా నందే చిదాత్మని ఇతి రామపదేనా సౌరబ్రహ్మ బిధీయతే" అంటే, "అనంతుడు, నిత్యానందుడు, చిదాత్మకుడుయైన ఎవరియందు యోగులు క్రీడిస్తున్నారో ఆ పరబ్రహ్మమే 'రామ' పదముచేత చెప్పబడుతున్నది" అని.

ఇదంతా ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే, 'వాల్మీకి రామాయణం' తరువాత కొన్ని శతాబ్దాలు గడిచేసరికి 'రామ' అంటే దశరథుని కుమారుడైన శ్రీరాముడనే అర్థం నామ మాత్రంగా మిగిలి, 'రామ' శబ్దం పరబ్రహ్మ స్వరూపానికి పర్యాయపదమైంది. సంత్ కబీరు స్తుతించిన 'రాముడు' సాకేతరాముడు కాదు! నిరాకార పరబ్రహ్మతత్వాన్నే కబీరు రాముడన్నాడు. భగీరథుడు సురగంగను భువికి తెచ్చినట్లు కంబన్, తులసీదాసు మొ॥న మహాకవులు పురాణేతిహాసాలలో చెప్పబడ్డ ఈ రామతత్వాన్ని పండిత లోకపు చెర నుండి విడిపించి ప్రజాబాహుళ్యానికందించారు. తులసీదాసు "రామచరితమానసం"లో పైన పేర్కొన్న పురాణేతిహాసాలలోని రామనామతత్వం యొక్క సారాన్ని మనోహరంగా వర్ణించాడు. అంతేకాదు! 16, 17 శతాబ్దాలలో ప్రభవించిన రామాయణ కవులందరి మీదా తులసీదాసు ప్రభావం అంతో యింతో వున్నది. ఈ సంత్ కవులు ఎక్కువగా 'రామ' శబ్దాన్ని భగవంతునికి పర్యాయపదంగా ప్రయోగించారు. అందుకే 'శ్రీరామ విజయం'లో ఎన్నో చోట్ల 'రామ' శబ్దం భగవంతుడనే అర్థంలోనూ, బ్రహ్మానందుడనే (శ్రీధర కవి గురువు) నామం 'సద్గురువుకు' పర్యాయ పదంగానూ వాడబడటం మనకు కనిపిస్తుంది.

**ప్రశ్న : "శ్రీసాయిబాబా చిలుం త్రాగేవారు కదా? బాబా వంటి దైవస్వరూపులు గంజాయి వంటి మాదక పదార్థాలు సేవించడం ఎంతవరకు సమంజసం?" (-జి.విష్ణువర్ధన్, గుంటూరు)**

**జవాబు** : "చిలుం త్రాగడమంటే గంజాయి సేవించడమని మీకెవరు చెప్పారు? బాబా గంజాయి వంటి మాదక (మత్తు) పదార్థాలను ఎన్నడూ ముట్టుకోలేదు. బాబా చిలుం గొట్టంతో పీల్చినది





('తన కోసం వంట, తనకంటూ ఇల్లు లేక, దేహముపట్ల, విషయాలపట్ల ఉపేక్ష కలవాడై, ఆహారము కొరకు మాత్రమే గ్రామములోనికి అడుగుపెడుతూ, ఎప్పుడూ మౌనియై బ్రహ్మధ్యానమునందు తన్మయుడై ఉంటాడు. భిక్షకై మట్టిమూకుడు, నివాసానికి చెట్ల నీడ, చింకిబొంతలే దుస్తులు, అన్నింటియందును సమత్వబుద్ధి, ఇవి ముక్తుడయిన యతి యొక్క లక్షణములు') – అన్న స్మృతి వాక్యాన్ని గుర్తుకు తెస్తుంది. పగలు రాత్రి అని లేక ఆ వేపచెట్టు క్రింద ఏకాంతంగా గడిపేవారు. తనకు తానై ఎవ్వరితోనూ మాట్లాడేవారు కారు. 'మితభాషణం మౌనం' అన్నట్లు ఒకవేళ మాట్లాడినా, ఒకటి రెండు మాటల్లోనే! ఆయన దివ్యవర్చస్సు, సాధు పద్ధతిని గమనించి, సాధుసేవలో అనురక్తి కలిగిన గ్రామస్థులెవరైనా భిక్షపెడితే స్వీకరించేవారు. గ్రామస్థుల వత్తిడిపై ఆ వేపచెట్టు ప్రక్కనే ఉన్న ఒక శిథిలమైన మసీదులోకి తన 'నివాసాన్ని' మార్చారు. సర్పం తనకంటూ ఒక నివాసాన్ని నిర్మించుకోక చీమలు పెట్టి వదలిన పుట్టలను ఎలా ఆశ్రయించి ఉంటుందో, అలానే సాధువు కూడా తనకంటూ ఆశ్రమాన్ని, నివాసాన్ని ఏర్పరచుకోరాదని శాస్త్రం. ప్రజలు విసర్జించిన గృహాల్లోనూ, దేవమందిరాల్లోనూ, చెట్లక్రింద మాత్రమే యతి తలదాచుకోవాలని విధి. శ్రీసాయి తన దేహయాత్రనంతటిని అలా 'అనికేతుడు'గానే సాగించారు.

'గ్రామమన్నార్థ మాశ్రయేత్' అని చెప్పినట్లు, భిక్ష కొరకు మాత్రమే శిరిడీ గ్రామంలోకి వెళ్ళేవారు. యతి ఎవరింట్లోనూ భోజనం చెయ్యరాదని నియమం. శ్రీసాయి ఎప్పుడూ ఎవ్వరింట్లోను అడుగుపెట్టలేదు. "నప్రసజ్జేత విస్తరే" అన్నట్లు విస్తారంగా భిక్ష కోసం వెళ్ళేవారూ కాదు. ఐదిండ్లకడనే భిక్ష చేసేవారు. ఐదిండ్లు మాత్రం ఎందుకు? ఒక ఇంటి భిక్షతోనే తృప్తి పడవచ్చుకదా? అంటే, 'భైక్షేణ వర్తయేన్నిత్యం నైకాన్నాదీ భవేద్యతీ' (ప్రతిరోజు యతి పెక్కు ఇండ్లకు వెళ్ళి తెచ్చుకున్న అన్నమునే తినవలెను. ఒక్క ఇంటి అన్నమును తినరాదు) – అని ఏకాన్న భోజనానికున్న స్మృతి నిషేధం స్మృతికి వస్తుంది. తేనెటీగ ఎలాగయితే ఒకే పుష్పం నుండి గాక అనేక పుష్పాల నుండి మధువును సంగ్రహిస్తుందో, అలాగే పరివ్రాజకుడు అనేక ఇండ్ల వద్ద నుండి భిక్షను స్వీకరించాలి. అందుకే భిక్షను 'మధూకరమ'ని అంటారు. ముందుగా నిర్ణయింపబడ్డ సమయానికి 'ఫలానా' స్వాములవారు, శిష్యసమేతంగా, అట్టహాసంతో భక్తుని ఇంటిముందు వాహనం దిగి, పూర్ణకుంభంతో ఇచ్చిన స్వాగతాన్నందుకొని, పాదపూజ మొదలైన తంతు ముగిసిన తరువాత పంచభక్ష్య పరమాన్నాలతో విందుగుడిచి, 'దక్షిణ' స్వీకరించి, సందర్భానుసారం ఏదో మంత్రాన్ని భక్తుని చెవిలో అనుగ్రహించి,



వెళ్ళే – '**భ్రష్ట భిక్ష**' కాదు బాబా ఆచరించినది! ఆ బాపతు 'భిక్ష'ను "అభిపూజిత లాభాంస్తుజుగుప్సేతైవ సర్వశః । అభిపూజిత లాభైశ్చయతిర్ముక్త్యోపి బధ్యతే" ('తనను గౌరవించి ఇచ్చిన భిక్షాదులను యతి ఎల్లప్పుడు స్వీకరించరాదు! అట్టి భిక్షాదుల వల్ల ఆ యతి ముక్తుడయినా బంధంలో చిక్కుకుంటున్నాడు') అని స్మృతి తీవ్ర నిరసనాపూర్వకంగా హెచ్చరిస్తున్నది.

"భవత్పూర్వం చరేద్భైక్ష్య" అని శాస్త్రం. "భవతి భిక్షాందేహి..." అంటూ భవచ్ఛబ్దాన్ని నిస్సంకోచంగా చెప్తూ గుమ్మం ముందు నిలచి భిక్షను యాచించవలెను. శ్రీసాయి ఇంటి గుమ్మం ముందు నిలుచుని (మరాఠీభాషలో) "ఆబాదే ఆబాద్... రోటీలావ్" అని భిక్ష అడిగేవారు. లభించిన భిక్షను మసీదులోని ధునిలో(అగ్ని) కొంత వేసి, తక్కినది ఓ మూల ఉంచేవారు. కుక్కలు, పిల్లులు తదితర జీవులు తమ ముట్టెలతో గెలికి తినేవి. వాటిని ఎన్నడూ తరిమేవారుకారాయన. తమ భోజన సమయం కాగానే, అలా ఆ జీవులు తిని వదిలేసిన ఆ ఆహారాన్నే భుజించేవారు. ఆయన ఖ్యాతి నలుమూలలా వ్యాపించి, వేలసంఖ్యలో భక్తులు తమ దర్శనార్థం వచ్చి ఖరీదయిన వంటకాలను బాబాకు నివేదించేవారు. ఆ పదార్థాలనన్నింటిని పేదసాధలకు భక్తులకు పెట్టి తాను మాత్రం స్వయంగా తెచ్చుకున్న భిక్షాన్నాన్నే అమృతప్రాయంగా తినేవారు. ఇది చూస్తే – "భిక్షాహారీ నిరాహారీ భిక్షనైనా ప్రతిగ్రహః । అసంతోవాపి సంతోవసోమసానం దినేదినే" (భిక్షాహారాన్ని మాత్రమే భుజించేవాడు నిరాహారి అని అనబడతాడు. భిక్షను అడగడం వల్ల ప్రతిగ్రహ దోషం అంటదు. సజ్జనుడినుండైనా, దుర్జనుడినుండైనా ఎవడు భిక్షను యాచించి భుజిస్తాడో వాడు ప్రతిదినమూ అమృతపానము చేసిన వాడగుచున్నాడు!') అనే శాస్త్రవాక్యం గుర్తుకు రాకమానదు.

ఇంతవరకు చేసిన, శ్రీసాయి చర్యలకు–శాస్త్ర వాక్యాలకు గల సారూప్య విషయక చర్చ యొక్క సారాంశం, బాబా శాస్త్రనియమాలను తెలిసికొని, వాటిని విధిగా పూనికతో ఆచరించారని కాదు! నిజానికి శ్రీసాయిబాబా వంటి మహాత్ముల ఆచరణ–బోధనలే శాస్త్రాలకు ఆధారము ప్రమాణమూ కూడా! "ఆధారశ్చైవ సాధునామ్మ"ని మనుస్మృతి. నిజానికి ఆత్మజ్ఞానానంద పరవశులైన మహాత్ముల అనుభూతుల స్మృతులే మానవాళి కందిన మహిత శ్రుతులు, వారి చర్యలే మానవధర్మశాస్త్రాలకు ఆధారస్మృతులు. తరచిచూస్తే, సకల శ్రుతి–స్మృతి పురాణేతిహాసాలసారం శ్రీసాయిబాబా వంటి మహాత్ముల సచ్చరితల సారమే కదా!

– సాయిభక్తి సాధనా రహస్యం



# రామ జననానికి ముందే రామస్మరణా?

ఎం.అనంతరామకృష్ణన్, రావూరు



**ప్రశ్న : రామజననానికి ముందే శ్రావణుడు శ్రీరామస్మరణ ఎలా చేశాడు?**

**జవాబు** : మంచిప్రశ్న! శ్రీరాముడు పుట్టకముందే దశరథుని బాణంచే హతుడైన శ్రావణుడు, తన అవసాన కాలంలో శ్రీరామస్తుతి చేస్తూ ప్రాణాలు వదిలాడని శ్రీధరకవి వ్రాయడం. (చూ. 'సాయిపథం' డిసెంబరు 1988) – సాహిత్య విమర్శ దృష్ట్యా – ఒక 'కాల(గణన)దోషం (Anachronism)! అయితే, శ్రీధరకవి అంతటి పండితుడు అలా వ్రాయడానికి కారణము ఏమయ్యుంటుందనే విషయాన్ని ఇక్కడ కొంచెం చర్చించుకొందాం. రామనామం దాశరథితోనే పుట్టలేదు. ఆయన కంటే ముందే పరశురాముడిగా, భార్గవరాముడిగా పేరు పొందిన జమదగ్ని కుమారుడైన 'రాముడు' మరొకరున్నారనే విషయం తెలిసినదే. ఋగ్వేదంలో కూడా మనకీ 'రామ' శబ్దం కనిపిస్తుంది. కానీ రఘురాముని వల్లనే 'రామ' నామం ఎంతో ప్రాశస్తి పొందడమే గాక, క్రమేణా శ్రీరాముణ్ణి అవతార పురుషునిగా, సాక్షాత్తూ పరబ్రహ్మ స్వరూపంగా ఆరాధించే రామోపాసనకు బహుళ ప్రాచుర్యం కలిగింది.

'రామ' అనే పదానికి 'ఆనందింపచేయువాడు' (రమయతి–ఇతిరామః) అని అర్థం. కానీ అష్టాదశ పురాణాలు శ్రీరాముడిని సర్వదేవాత్మకుడిగా, సాక్షాత్ పరబ్రహ్మంగా వర్ణించేందుకు ఒకదానితో ఒకటి పోటీ పడ్డాయి. వీటిలో పద్మ, బ్రహ్మాండపురాణాలకు అగ్రస్థానం లభిస్తుంది. 'బ్రహ్మవైవర్త పురాణం' శ్రీరాముడు సాక్షాత్ విష్ణువని చెబుతూ, రా–అనగా లక్ష్మి, మ–అనగా ఈశ్వరవాచకం, లక్ష్మీపతిగాన రాముడని చెప్తారు. ("రా చేతి లక్ష్మీవచనో మశ్చాపీశ్వర వాచకః") అని రామ పదాన్ని నిర్వచిస్తున్నది పద్మపురాణంలో ఒకచోట. "శ్రీరామ రామ రామేతి రమేరామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామనామవరాననే" అంటూ తాను సదా రామనామం జపిస్తూ, శ్రీరాముని యందే రమిస్తుండే రామభక్తున్ని" అని శివుడు పార్వతికి చెప్పినట్లు వుంటే, అదే పురాణంలో మరోచోట, శివుడుతానే శ్రీరామునిగ అవతరించనున్నట్లు ఋషులతో ప్రకటించినట్లు చెప్పబడింది. "పూర్వం బ్రహ్మదేవతలతో కూడా, భూమియందు అవతరించి రావణాధి రాక్షసులను సంహరించడం చేత రాముడని లోకమున చెప్పబడెను" అని రాముడు బ్రహ్మ యొక్క అవతారమని "బ్రహ్మాండపురాణం" చెబుతున్నది. అదే పురాణంలో మరోచోట, "పరాశక్తి యొక్క (పది) చేతిగోళ్ళ నుండి దశావతారాలు ఉద్భవించాయి" అని చెప్పబడివుంది. అంతేకాదు! 'దేవీమంత్ర రహస్యమ'నే తంత్ర గ్రంథం "శ్రీకృష్ణుడు